నేటి నిజం

తెలుగు దినపత్రిక

website:www.netinijam.com

E-mail : netinijam93@gmail.com

పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం ఎదుట టీఆర్ఎస్ ఎంపీల నినాదాలు

న్యూఢిల్లీ, మార్చి 25:: పార్లమెంట్ ఆవరణలోని గాంధీ విగ్రహం ఎదుట టీఆర్ఎస్ ఎంపీలు నిరసన కార్యక్రమం చేపట్టారు. తెలంగాణలోని అన్ని జిల్లాలకు నవోదయ విద్యాలయాలు కేటాయించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్రానికి న్యాయం చేయాలని కేంద్రాన్ని కోరారు.

ఈ నిరసన కార్యక్రమంలో ఎంపీలు నామా నాగేశ్వర్ రావు, కొత్త ప్రభాకర్ రెడ్డి, నేతకాని వెంకటేశ్, రాములు, పసునూరి దయాకర్, మన్నె శ్రీనివాస్ రెడ్డి, బీబీ పాటిల్ పాల్గొన్నారు.

నవోదయ విద్యాలయాల ఏర్పాటుపై ఉభయ సభల్లో టీఆర్ఎస్ ఎంపీలు వాయిదా తీర్మానం ఇచ్చిన సంగతి తెలిసిందే. రాజ్యసభలో టీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నాయకులు కే. కేశవరావు, లోకసభలో టీఆర్ఎస్ పక్ష నేత నామా నాగేశ్వరరావు వాయిదా తీర్మానం ఇచ్చారు.

హైదరాబాద్ శనివారం 26-3-2022 RNI No.52865/93·Postal No\.H/SD/258/2020-2022 ఎడిటర్: బైస దేవదాస్: సెల్:9000065433 సంపుటి :28 సంచిక: 196 పేజీలు:4 వెల: రూ.1/-

యూపీ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన యోగి ఆదిత్యనాథ్



న్యూఢిల్లీ, మార్చి 25:ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా యోగి ఆదిత్యనాథ్ రెండోసారి ప్రమాణ స్వీకారం చేశారు. యూపీ గవర్నర్ ఆనందీబెన్ పాటిల్ యోగితో ప్రమాణ స్వీకారం చేయించారు. లక్నోలోని అటల్ బిహారీ వాజ్‌పాయ్ ఏకనా స్టేడియంలో ఈ ప్రమాణ స్వీకార మహోత్సవం జరిగింది. యోగి ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత? డిప్యూటీ సీఎంలుగా కేశవ ప్రసాద్ మౌర్య, బ్రజేశ్ పాఠక్ ప్రమాణ స్వీకారం చేశారు. వీరి తర్వాత 53 మంది మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు.

ఈ ప్రమాణ స్వీకారానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షా, బీజేపీ అధ్యక్షుడు జేపీ నడ్డా, కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్, గడ్కరీ, స్మృతి ఇరానీ, అనురాగ్ ఠాకూర్‌తో సహా బీజేపీ పాలిత ముఖ్యమంత్రులు పాల్గొన్నారు.

యోగి కేబినెట్‌లోకి ఏకే శర్మ..

ఏకే శర్మ మాజీ ఐఏఎస్ అధికారి. మోదీకి అత్యంత సన్నిహితుడు. పీఎంఓలో కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఆ తర్వాత ఆయన యూపీ బీజేపీ ఉపాధ్యక్షునిగా నియమితులయ్యారు. సీఎం యోగికి, ఈయనకు మధ్య సత్సంబంధాలు లేవని వార్తలొచ్చాయి. చివరికి ఈయన యోగి కేబినెట్‌లో మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. ఇక యూపీ బీజేపీ రాష్ట్ర అధ్యక్షునిగా బాధ్యతలు నిర్వర్తించిన స్వతంత్ర దేవ్ సింగ్‌ను ఈ సారి కేబినెట్‌లోకి తీసుకొని, ప్రమోషన్ కల్పించారు.

ఇద్దరేసి చొప్పున ప్రమాణం

కేబినెట్ మంత్రులు ఒక్కొక్కరుగా ప్రమాణ స్వీకారం చేశారు. మొత్తం 18 మంది కేబినెట్ మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు. ఆ తర్వాత సహాయ మంత్రుల సంఖ్య ఎక్కువగా ఉన్న నేపథ్యంలో ఇద్దరేసి చొప్పున ప్రమాణ స్వీకారం చేశారు.

కేబినెట్ మంత్రిగా ప్రమాణం చేసిన జితిన్ ప్రసాద

కాంగ్రెస్ నుంచి బీజేపీలోకి వచ్చిన యువనేత జితిన్ ప్రసాద కేబినెట్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేశారు. గవర్నర్ ఆయనతో ప్రమాణం చేయించారు. ప్రమాణ స్వీకారం తర్వాత సంప్రదాయం ప్రకారం ముఖ్యమంత్రి యోగికి, ప్రధాని మోదీకి అభివాదం చేశారు. జితిన్ ప్రసాద బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన అత్యంత కీలకమైన నేత. చాలా కాలం కాంగ్రెస్‌లో వున్నారు. రాహుల్ గాంధీకి అత్యంత సన్నిహితుడిగా పేరు పొందారు. అయితే.. జ్యోతిరాదిత్య సింధియా కాంగ్రెస్‌ను వీడిన కొద్ది రోజులకే జితిన్ ప్రసాద కూడా కాంగ్రెస్‌ను వీడి, బీజేపీలో చేరారు.

కిందటి నెల 'మన్ కీ బాత్' కార్యక్రమంలోని కొన్ని ఆసక్తిదాయక అంశాలను వివరించే ఒక చిన్న పుస్తకాన్ని శేర్ చేసిన ప్రధాన మంత్రి

న్యూఢిల్లీ, మార్చి 25:గత నెల లో చమన్ కీ బాత్ ('మనసు లో మాట') కార్యక్రమం లో ఆసక్తిదాయకమైనటువంటి అంశాల ను వివరిస్తూ సాగే ఒక చిన్న పుస్తకాన్ని ప్రధాన మంత్రి శ్రీ నరేంద్ర మోదీ శేర్ చేశారు. పుస్తకం లో కిందటి నెల 'మన్ కీ బాత్' (మనసు లో మాట) కార్యక్రమం లో ప్రస్తావన ఉన్న వ్యక్తుల ఇంటర్ వ్యూ లు కూడా ఉన్నాయి. ఈ నెల లో 'మన్ కీ బాత్' (మనసు లో మాట) కార్యక్రమం 2022వ సంవత్సరం మార్చి నెల 27వ తేదీ న ఉదయం 11 గంటల కు ఉంటుందని కూడా ప్రధాన మంత్రి తెలియజేశారు.

ప్రధాన మంత్రి ఒక ట్వీట్ లో –

" గడచిన నెల లో జరిగిన చమన్ కీ బాత్ (మనసు లో మాట) కార్యక్రమం లోని కొన్ని ఆసక్తికరమైనటువంటి అంశాల ను వివరించే ఒక చిన్న పుస్తకం ఇదుగో. 'మన్ కీ బాత్' (మనసు లో మాట) కార్యక్రమం లో పాలుపంచుకొన్న కొందరు వ్యక్తుల తో ఇంటర్ వ్యూ లు కూడా ఈ చిన్న పుస్తకం లో పొందుపరచడమైంది.

ఈ నెల 27వ తేదీ న ఉదయం 11 గంటల కు జరిగే కార్యక్రమం లో మీరు పాలుపంచుకొంటారని ఎదురుచూస్తున్నాను. http://davp.nic.in/ebook/mib/mannkibaat/index.html అని పేర్కొన్నారు.

లారీ, టాటా ఏస్ ఢీ..ఒకరి మృతి, మరొకరి పరిస్థితి విషమం

ములుగు, మార్చి 25:: జిల్లాలో ఘోర రోడ్డుప్రమాదం చోటు చేసుకుంది. లారీ, టాటా ఏసీ వాహనాలు ఢీ కొనడంతో ఒకరు మృతి చెందారు. ఈ విషాదకర సంఘటన ములుగు మండలం మహ్మద్ గౌస్ పల్లి స్టేజ్ సమీపంలోని జాతీయ రహదారిపై జరిగింది. స్థానికుల కథనం మేరకు.. లారీ, టాటా ఏసీ వాహనాలు ఎదురెదురుగా ఢీ కొనడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. మరొకరికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని క్షతగాత్రుడిని దవాఖానకు తరలించారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

చరిత్రలో నేటినిజం

కం॥ సత్య "దివాకర్ల" కులని
భవ్య మగా కవిత నుపమ పండిత శ్రేష్ఠున్
సత్ప్రేమ్ణ సౌగంధ చెప
దివ్యాత్ముండైన ఘనుని "తిరుపతి శాస్త్రిన్" ॥

(మార్చి 26 దివాకర్ల తిరుపతి శాస్త్రి జయంతి...)

–రాధశ్రీ

సెల్: 9494481210

హైదరాబాద్‌తో కలిసి పనిచేయనున్న బోస్టన్ సిటీ

బోస్టన్, మార్చి 25: హైదరాబాద్ నగరంతో కలిసి పని చేసేందుకు అమెరికాలోని బోస్టన్ సిటీ ముందుకు వచ్చింది. బోస్టన్‌లో ఆరోగ్య రంగంపై జరిగిన గ్లోబర్ ఇన్నోవేషన్-2022 సదస్సులో పాల్గొన్న మసాచుసెట్స్ గవర్నర్ చార్లీ బేకర్.. మంత్రి కేటీఆర్‌కు ఈ మేరకు హామీఇచ్చారు. హైదరాబాద్‌కు, బోస్టన్ నగరానికి మధ్య అనేక సారూప్యతలు ఉన్నాయని ఆయన చెప్పారు. ముఖ్యంగా హైదరాబాద్ తరహాలోనే బోస్టన్‌లో కూడా ఫార్మా, లైఫ్ సైన్సెస్, ఐటీ రంగాలకు చెందిన అనేక కంపెనీలు పని చేస్తున్నాయన్నారు. రెండు రాష్ట్రాల మధ్య పెట్టుబడులకు సంబంధించిన పరస్పర అవకాశాలను పరిశీలించడంతో పాటు లైఫ్ సైన్సెస్ ఫార్మా కంపెనీల మధ్య అవగాహన ఒప్పందాలు కుదుర్చుకోవడం వంటి కార్యక్రమాలను చేపట్టాల్సిన అవసరం ఉందని చార్లీ బేకర్ పేర్కొన్నారు. తద్వారా ఈ రంగంలో అనేక నూతన పరిశోధనలు, ఆవిష్కరణలు వచ్చే అవకాశం ఉందన్నారు.

బోస్టన్‌లో హెల్త్ రికార్డుల డిజిటలీకరణ కొనసాగుతుందని, తద్వారా అక్కడి పౌరులకు అనేక ప్రయోజనాలు కలుగుతున్నయన్న విషయాన్ని బేకర్ ప్రస్తావించారు. ముఖ్యంగా కరోనా సంక్షోభ సమయంలో ఈ డిజిటల్ హెల్త్ రికార్డుల వలన వేగంగా వారికి చికిత్స అందించేందుకు అవకాశం కలిగిందని చెప్పారు.

ఇరు నగరాల మధ్య అవగాహన కోసం చేపట్టే కార్యక్రమాల వలన భవిష్యత్తులో మరిన్ని పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని మంత్రి కేటీఆర్ అభిప్రాయపడ్డారు. బయో లైఫ్ సైన్సెస్ రంగాలకు ప్రాధాన్యం పెరుగుతున్న నేపత్యంలో హైదరాబాద్‌లో ఉన్న అవకాశాలను వివరించారు. హైదరాబాద్‌లో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు రావాలని కోరారు. తెలంగాణలో కూడా ప్రయోగాత్మకంగా రెండు జిల్లాల్లో హెల్త్ రికార్డ్‌లను డిజిటలైజేషన్ చేస్తున్నామని చెప్పారు. ప్రస్తుతమున్న లైఫ్ సైన్సెస్ రంగంలోని సైంటిస్టులతోపాటు ఐటీ, టెక్ రంగాల డాటా సైంటిస్టుల చేస్తున్న ఉమ్మడి కృషితో రానున్న రోజుల్లో అద్భుతమైన ఆవిష్కరణలు వచ్చే అవకాశం ఉందన్నారు. వివిధ రంగాలకు ఇస్తున్న ప్రాధాన్యత వలన రాష్ట్రం సమగ్రంగా అభివృద్ధి చెందుతుందని, పెట్టుబడుల గమ్యస్థానంగా మారిందని కేటీఆర్ అన్నారు.

తెలంగాణ ప్రజల్ని కించపరిచేలా కేంద్ర మంత్రి పీయూష్ వ్యాఖ్యలు

హైదరాబాద్, మార్చి 25: తెలంగాణ ప్రజల్ని కించపరిచేలా కేంద్ర మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడారని, తెలంగాణ ప్రజలను నూకలు తినమనండి అనే రీతిలో పీయూష్ మాట్లాడి అవమానపరిచారని పంచాయితీ రాజ్,గ్రామీణ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు.పీయూష్ కు ఇక్కడి బీజేపీ నేతలకు తెలంగాణ ప్రజలు బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు.శుక్రవారం టీఆర్ఎస్ ఎల్పీ కార్యాలయంలో ఎమ్మెల్సీలు పల్లారాజేశ్వర్ రెడ్డ, గంగాధర్ గౌడ్, యెగ్గెమల్లేశం, ఎల్.రమణ, పోచంపల్లి శ్రీనివాస్ రెడ్డి తదితరులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ నేతలు సిగ్గు లేకుండా కేంద్రానికి వంత పాడే ధోరణి మానాలని చెప్పారు. నలుగురు బీజేపీ ఎంపీ లు తెలంగాణ నుంచి ఉన్నా ఏం లాభం...తెలంగాణ లో వ్యవసాయం రూపు రేఖలు గతం లోకి ఇప్పటికీ మారిపోయాయంటే అది కేసీఆర్ చలవే.ఇంజినీర్లు, సాఫ్ట్ వేర్ నిపుణులు కూడా వ్యవసాయం వైపు మొగ్గుతున్నారంటే కేసీఆర్ తెలంగాణ రైతు అనుకూల విధానాలే కారణమన్నారు.

తెలంగాణ రైతుల కోసం చేస్తున్న మేలు లో కేంద్రం ప్రమేయం ఏమైనా ఉందా?..పట్టణాల నుంచి పల్లెలకు ప్రజలు వలసలు పోయే పరిస్థితి నెలకొంద.. దమ్ముంటే తెలంగాణ ప్రభుత్వం రైతులకేమి చేసిందో తేల్చుకోవడానికి పీయూష్ గోయల్ హైద్రాబాద్ కు చర్చకు రావాలని డిమాండ్ చేశారు.ఎవరు నూకల బియ్యం తింటారో తేల్చుకుందాం అన్నారు. కేంద్రం రైతులకేమి చేసిందో తెలంగాణ ఏమి చేసిందో తేల్చుకుందామని, పీయూష్ గోయల్ సిగ్గు లేకుండా కేసీఆర్ ను తెలంగాణ వ్యతిరేకి అంటున్నాడు.ఒకప్పుడు నేను కూడా వ్యవసాయం కోసం ఏడు బోర్లు వేసి అలసి పోయాను. వ్యవసాయం వేం మానుకుందామనుకుంటే కేసీఆర్ విధానాల ఫలితంగా నీళ్లు వచ్చాయి..

మళ్లీ వ్యవసాయానికి వైభవం వచ్చిందన్నారు.

'మా నాన్న బతికుంటే కేసీఆర్ విధానాలతో బతికిన వ్యవసాయం చూసి సంతోషించే వారు.బాయిల్డ్ రైస్ కు ముడి బియ్యానికి తేడా తెలియని మూర్ఖులు బీజేపీ నేతలు.తెలంగాణ సోయి వారికి ఏ మాత్రం లేదు.ఇజ్జత్ లేకుండా మాట్లాడుతున్న బీజేపీ నేతలను గ్రామాల నుంచి ఢిల్లీ కి తరమాలని ఎర్రబెల్లి పేర్కొన్నారు. వడ్లు కొనిపించేదాక వారిని గ్రామాల్లో అడుగు పెట్టనివ్వొద్దు..యాసంగి ధాన్యం కేసీఆర్ కొనకుంటే కేంద్రం తో కొనిపిస్తామని బండి సంజయ్ మాట్లాడాడు. ఇపుడు మాట తప్పి మరోలా మాట్లాడుతున్నాడు.కిషన్ రెడ్డి, బండి సంజయ్ లకు సిగ్గుండాలి.సీఎం కేసీఆర్ ను ధాన్యం కొనమని సిగ్గు లేకుండా బండి సంజయ్ లేఖ రాశారు.వ్యవసాయ చట్టాల పై రైతులు కేంద్రం మెడలు వంచినట్టే తెలంగాణ రైతులు ఏకమై ధాన్యం కొనేదాకా ఉద్యమిస్తారని 'ఆయన స్పష్టం చేశారు.

శ్రీలంకలో ఆకలి కేకలు.. కిలో బియ్యం రూ.500.. పంచదార రూ.290!

న్యూఢిల్లీ, మార్చి 25:మన పొరుగుదేశం శ్రీలంకలో ఆకలి కేకలు వినిపిస్తున్నాయి. కిలో చక్కెర రూ.290, కిలో బియ్యం రూ.500, కేవలం 400 గ్రాముల పాలపొడి రూ.790 పలుకుతున్నది. ఇవి మాత్రమే కాదు లీటర్ పెట్రోల్ ధర రూ.50, లీటర్ డీజిల్ ధర రూ.75 పెరిగింది. 1948లో స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత శ్రీలంక ఎదుర్కొంటున్న దయనీయ పరిస్థితి ఇది. ఉక్కు పిడికిలి బిగించిన డ్రాగన్ నుంచి తీసుకున్న భారీ రుణాలు శ్రీలంక దివాళా తీయడానికి దారి తీసిన పరిణామాలు.

నిత్యావసరాల కోసం దిగుమతులే ఆధారం

ఆయిల్, ఆహారం, కాగితం, పప్పులు, ఔషధాలు, వైద్య పరికరాల కోసం పూర్తిగా విదేశాల నుంచి దిగుమతులపైనే శ్రీలంక ఆధారపడింది. రవాణ సంబంధ పరికరాలు కూడా దిగుమతి చేసుకోవాల్సిందే. ప్రజల రోజువారీ నిత్యావసర వస్తువులను దిగుమతి చేసుకోవడానికి శ్రీలంక వద్ద కేవలం 15 రోజులకు సరిపడా డాలర్లు మాత్రమే ఉన్నాయి. మార్చి నాటికి కేవలం 2.36 బిలియన్‌డాలర్లు మాత్రమే మిగిలాయి. వివిధ విద్యాసంస్థల విద్యార్థులకు పరీక్షల నిర్వహణకు అవసరమైన పేపర్, ఇంక్ కూడా అందుబాటులో లేదు.

శ్రీలంకలో పెట్రోల్,డీజిల్ ధరలు ఇలా

డీజిల్, పెట్రోల్, గ్యాస్ పరిస్థితి మరింత తీవ్రంగా పరిణమించింది. రెండు వారాల క్రితం లీటర్ పెట్రోల్ ధర రూ.50, లీటర్ డీజిల్ ధర రూ.75 పెంచేసింది శ్రీలంక సర్కార్. దీంతో లీటర్ పెట్రోల్ ధర 254 శ్రీలంక రూపాయలు, లీటర్ డీజిల్ 176 శ్రీలంక రూపాయలు. పెట్రోల్/ డీజిల్ కొనుగోళ్ల కోసం పెట్రోల్ బంక్‌ల వద్ద బారులు తీరిన వారిలో పలువురు మరణించారు. ఇప్పటికీ పెట్రోల్ పంపుల వద్ద భారీ క్యూలైన్లలో వేల మంది ప్రజలు ఇంధనం కోసం వేచి చూస్తున్నారు. పరిస్థితి విషమించకుండా పెట్రోల్ బంకుల వద్ద సైన్యాన్ని మోహరించింది గొటాబయ్యా సర్కార్.

క్రూడ్ కొరతతో ఏకైక రిఫైనరీ మూసివేత

మనదేశంలో దాదాపు మారుమూల పల్లెలకూ ఎల్పీజీ గ్యాస్ అంటే వంట గ్యాస్ అందుబాటులోకి వచ్చినా ఇప్పటికీ శ్రీలంకలో 20 శాతం కుటుంబాలు కిరోసిన్ స్టవ్‌లపైనే వంట చేసుకోవాల్సిన దుస్థితి. భారత్‌లో పెట్రోల్, డీజిల్ మాదిరిగా శ్రీలంకలో బంకుల ద్వారా కిరోసిన్ పంపిణీ చేస్తుంటారు. పరిస్థితి దారుణంగా విషమించడానికి మరో కారణం కూడా ఉంది.ముడి చమురు నిల్వల కొరతతో దేశంలో ఉన్న ఏకైక ఆయిల్ రిఫైనరీ ప్లాంట్‌ను సర్కార్ మూసేసింది.

పేనం నుంచి పొయ్యిలోకి ఇలా

ముడి చమురు, సహజ వాయువు కొరత లంకేయుల పరిస్థితి పేనం మీద నుంచి పొయ్యిలో పడేలా చేసిందన్న విమర్శలు ఉన్నాయి. 12.5 కిలోల వంట గ్యాస్ ధర రూ.1359 పెంచేశారు. దీంతో ఆ వంట గ్యాస్ సిలిండర్ ధర రూ.4119 పలుకుతున్నది. ఆహార పదార్థాల ధరలు కూడా ఇబ్బడిముబ్బడిగా పెరిగిపోయి.. ఆహార ద్రవ్యోల్బణం 25.7 శాతం పెరిగింది. పాలు, బ్రెడ్ వంటి ఆహార పదార్థాలు, నిత్యావసర వస్తువులు ధరలు ఆగేది లేదంటూ పైపైకి దూసుకెళ్తున్నాయి. కిలో చక్కెర ధర రూ.290 పలికితే, 400 గ్రాముల పాల పొడి రూ.790లకు లభిస్తున్నది. దీంతో కప్ టీ సేవించాలంటే రూ.100 చెల్లించాల్సిందే మరి.

మిస్సింగ్ బాలుడు- ట్రావెల్ బ్యాగ్‌లో శవంగా కనిపించాడు

న్యూఢిల్లీ, మార్చి 25:మిస్సింగ్ అయిన బాలుడు, ఒక ట్రావెల్ బ్యాగ్‌లో శవంగా కనిపించాడు. కిడ్నాపర్లు అతడి గొంతు కోసి హత్య చేశారు. దేశ రాజధాని ఢిల్లీలో ఈ దారుణ ఘటన జరిగింది. రోహిణీ ప్రాంతానికి చెందిన 17 ఏండ్ల బాలుడు గురువారం రాత్రి అదృశ్యమయ్యాడు. దీంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు.

కాగా, వై బ్లాక్ మంగోల్‌పురి ఎదురుగా ఉన్న పీర్ బాబా మజార్ సమీపంలోని రోడ్డు పక్కన ఒక ట్రావెల్ బ్యాగులో గుర్తు తెలియని మృతదేహం ఉన్నట్లు శుక్రవారం ఉదయం 7 గంటలకు పోలీసులకు సమాచారం అందింది. దీంతో పోలీసులు అక్కడకు చేరుకుని ఆ ట్రావెల్ బ్యాగును పరిశీలించారు. అందులో ఒక బాలుడి మృతదేహం కుక్కి ఉన్నది. గొంతు కోసి ఉండటంతోపాటు శరీరంపై పలు చోట్ల గాయాలున్నట్లు పోలీసులు గుర్తించారు.

మృతుడి వివరాలు తెలియకపోవడంలో సమీప పోలీస్ స్టేషన్లలో నమోదైన మిస్సింగ్ ఫిర్యాదులపై పోలీసులు ఆరా తీశారు. దీంతో రోహిణీ సెక్టార్ 1లో గురువారం రాత్రి నుంచి కనిపించకుండా పోయిన 17 ఏండ్ల బాలుడి మృతదేహంగా గుర్తించారు. బాలుడి కుటుంబం ఫిర్యాదు మేరకు కిడ్నాప్, హత్య సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు దక్షిణ రోహిణి పోలీస్ స్టేషన్ అధికారి తెలిపారు.

డ్రామా థియేటర్‌పై దాడిలో 300 మంది మృతి



కీవ్, మార్చి 25: ఉక్రెయిన్‌లో కొన్ని రోజుల క్రితం మారియపోల్‌లోని డ్రామా థియేటర్‌పై రష్యా మిస్సైల్ దాడి చేసిన విషయం తెలిసిందే. ఈ ఘటనలో సుమారు 300 మంది మృతిచెంది ఉంటారని ఇవాళ ఓ అంతర్జాతీయ వార్తా సంస్థ వెల్లడించింది. డ్రామా థియేటర్‌లో సుమారు 1300 మంది తలదాచుకుంటున్నట్లు తొలుత వార్తలు వచ్చిన విషయం తెలిసిందే. థియేటర్ వద్ద పిల్లలు శరణార్థులగా తలదాచుకుంటున్నారని కూడా అక్కడ నేలపై రష్యన్ భాషలో రాశారు. కానీ రష్యా దళాలు ఆ థియేటర్‌పై దాడి చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. నిజానికి ఆ దాడిలో ఎంత మంది చనిపోయారో ఇంకా స్పష్టంగా లెక్క తెలియడం లేదు. ఉక్రెయిన్‌పై యుద్ధానికి వెళ్లిన రష్యా గత నెల రోజుల నుంచి పలు నగరాలపై దాడులు కొనసాగిస్తూనే ఉన్నది. ఓ మిలిటరీ ఫ్యూయల్ స్టోరేజ్ సెంటర్‌ను ధ్వంసం చేసినట్లు రష్యా ఇవాళ పేర్కొన్నది.

డ్రామా థియేటర్ నుంచి 200 మందిని రక్షించినట్లు ఇటీవల రష్యా మీడియా తెలిపింది. వెయ్యి మందికిపైగా మరణించారన్న వాదనలను రష్యా కొట్టిపారేసింది. శిథిలాల కింద నుంచి సుమారు 200 మంది కంటే ఎక్కువ మందిని కాపాడినట్లు నగర డిప్యూటీ మేయర్ సెర్గీ ఓర్లోవ్ తెలిపారు. డ్రామా థియేటర్‌పై దాడి జరిగిన రోజు తమ సైన్యం ఎటువంటి వైమానిక ఆపరేషన్ చేపట్టలేదని రష్యా మిలిటరీ చెప్పింది. తమ టార్గెట్ జాబితాలో ఆ థియేటర్ లేదని కూడా వెల్లడించింది.

ఇన్ని రోజులు రామ మందిరం.. ఇప్పుడు దావుద్ పేరుతో ఓట్ల వేట : ఉద్ధవ్ ఫైర్

బొంబాయి, మార్చి 25:బీజేపీపై అసెంబ్లీ వేదికగా మహారాష్ట్ర సీఎం ఉద్ధవ్ తీవ్రంగా విరుచుకుపడ్డారు. మనీలాండరింగ్ కేసులో అరెస్టైన మంత్రి నవాబ్ మాలిక్ రాజీనామాను బీజేపీ డిమాండ్ చేస్తున్న నేపథ్యంలో ఆయన తీవ్రంగా మండిపడ్డారు. అసలు బీజేపీ జమ్మూ కశ్మీర్‌లో మెహబూబా ముఫ్తీతో ఎందుకు పొత్తు పెట్టుకుందో చెప్పాలంటూ సూటిగా ప్రశ్నించారు. అసలు దావూద్ ఎక్కడుంటాడు? ఎవరికైనా తెలుసా? అంటూ ప్రశ్నించారు. బీజేపీ గత ఎన్నికల్లో రామ మందిరం పేరు మీదుగా ఓట్లు అడిగింది, ఇప్పుడు దావూద్ పేరు మీద ఓట్లు అడగానికి సిద్ధపడిందా? అంటూ అసహనం వ్యక్తం చేశారు.

ఒబామా లాడెన్ పేరు మీద ఎప్పుడైనా ఓట్లు అడిగారా? అంటూ ప్రశ్నించారు. బీజేపీకి నిజంగా దమ్ముంటే దావూద్‌ను చంపేయాలని, చంపేస్తారా? అని సీఎం ఉద్ధవ్ బీజేపీని ప్రశ్నించారు. నిజంగా మంత్రి నవాబ్ మాలిక్‌కు దావూద్‌తో సంబంధాలుంటే.. ఇన్ని సంవత్సరాలుగా కేంద్ర దర్యాప్తు బృందాలు ఏం చేశాయని సీఎం ఉద్ధవ్ సూటిగా నిలదీశారు. మంత్రి నవాబ్ మాలిక్‌కు సంబంధించిన వ్యవహారం ప్రస్తుతం కోర్టులో వుందని, ఈ విషయం మాజీ సీఎం ఫడ్నవీస్‌కు కూడా తెలుసని సీఎం ఉద్ధవ్ పేర్కొన్నారు.

డా॥ రాధేయ కవితా పురస్కారం - 2022

కవిత్వాన్నే జీవితంగా భావించిన సాహితీకృషీవలుడు డా॥ శ్రీ రాధేయ గారి గౌరవార్థం వారి శిష్యులు దోర్నాదుల సిద్ధార్థ, సుంకర గోపాల్, పెళ్లూరు సునీల్ "డా॥ రాధేయ కవితా పురస్కారం" పేరిట జాతీయ స్థాయి అవార్డు నెలకొల్పడం జరిగింది.పదమూడవ సంవత్సర పురస్కారం కోసం తెలుగులో కవిత్వం వ్రాసే ఏ ప్రాంతం కవుల నుంచైనా కవితలను ఆహ్వానిస్తున్నాము.

- వచన కవిత ప్రత్యేకంగా అవార్డు కొరకు వ్రాసినదై వుండాలి.
- ఎక్కడా ప్రచురితం కాలేదని హామీపత్రం జతపరచాలి.
- కవి పేరు, చిరునామా కవితపై ఉండకూడదు. హామిపత్రం మీదనే వ్రాయాలి.
- న్యాయనిర్ణేతలు ఎంపిక చేసిన ఉత్తమ కవితకు రూ.2116/- నగదు, జ్ఞాపికతో సత్కారం ఉంటుంది. మరో ఇద్దరికి ప్రత్యేక బహుమతులు ఇవ్వడం జరుగుతుంది.
- వస్తువు విషయంలో కవికి పూర్తి స్వేచ్ఛ కలదు. కవితలు సామాజిక స్పృహ కలిగి ఉండాలి.
- సుదీర్ఘ కవితలు పరిశీలించబడవు.
- కవితలు చేరాల్సిన చివరి తేది 30.04.2022.
- కవితలు ఇ-మెయిల్ లేదా వాట్సఅప్ ద్వారా పంపేవారు PDF రూపంలో పంపాలి. మా ఇ-మెయిల్ చిరునామా radheyakavithapuraskaram@gmail.com
- వాట్సఅప్ నెం 9440255647
- కవితలు పోస్ట్ ద్వారా చేరాల్సిన చిరునామా:

డా. పెళ్ళూరు సునీల్,
శ్యామసుందర పురం,
కోట గ్రామం,
కోట మండలం,
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా,
ఆంధ్ర ప్రదేశ్,
524411.

ఇట్లు

డా. రాధేయ పురస్కార కమిటి

సెల్: 9440255647 / 9492374787 / 9492638547

మూర్ఛరోగాన్ని నివారించే ప్రయత్నాలు చేద్దాం..!

(26 మార్చి 'ప్రపంచ మూర్ఛ రోగ అవగాహన దినం' సందర్భంగా)

ప్రపంచవ్యాప్తంగా 26 మార్చి రోజున 'వరల్డ్ పర్పుల్ డే లేదా ప్రపంచ మూర్ఛరోగ అవగాహన దినం లేదా వరల్డ్ ఎపిలెప్సీ అవేర్‌నెస్ డే' ఆనవాయితీగా నిర్వహించుకుంటున్నాం. ఎపిలెప్సీ లేదా మూర్ఛ రోగం లేదా కాకిసోమాల వ్యాధి పట్ల సామాన్య ప్రజలకు అవగాహన కల్పించే వేదికగా 26 మార్చి 'వరల్డ్ పర్పుల్ (ఊదా రంగు) డే' నిర్వహించడం జరుగుతుంది. ఈ రోజున పౌర సమాజ, ప్రభుత్వ సంఘాలు/సంస్థలు ఊదా రంగు వస్త్రాలు లేదా బాడ్జీలు ధరించి తమ సంఘీభావాన్ని మూర్ఛ రోగ బాధితులకు తెలియజేస్తారు. ప్రపంచవ్యాప్తంగా 65 మిలియన్ల ఎపిలెప్సీ రోగులు ఉన్నారని, వీరిలో 80 శాతం అభివృద్ధి చెందుతున్న, మధ్య ఆదాయ దేశాల్లోనే ఉన్నారని తేలింది. ప్రతి 26 అమెరికన్లలో ఒకరికి తన జీవితకాలంలో ఎపిలెప్సీ వచ్చే అవకాశం ఉందని తేలింది. ఎపిలెప్సీ రుగ్మతగల స్త్రీ పురుషులు పూర్తి జీవితాన్ని అనుభవించే అవకాశాలే ఎక్కువ. కొన్ని కేసుల్లో అకాలమరణాలు కూడా చోటు చేసుకోవచ్చు.

ఎపిలెప్సీ రోగ లక్షణాలు:

మూర్ఛ రోగ లక్షణాలుగా అసాధారణ ప్రవర్తన, స్పృహ కోల్పోవడం, తాత్కాలిక గందరగోళం, నిశ్చేష్టంగా చూడడం, కాళ్ళు చేతులు నియంత్రణ కోల్పోయి కదలడం, భయపడడం, ఉద్రేక పడడం లాంటివి కలిగి ఉంటారు. అధిక జ్వరం, తలకు గాయాలు, రక్తంలో షుగర్ లెవల్స్ పడిపోవడం, ఆల్కహాల్ అలవాటును ఒకే సారి మానడం లాంటి సందర్భాలలో మూర్ఛలు బయట పడతాయి.

సరైన చికిత్స అందుబాటులో లేని ఎపిలెప్సీ రుగ్మత చిన్న పిల్లలు, వృద్ధులలో అధికంగా కనిపిస్తుంది. మహిళల కన్న పురుషుల్లో దీని ప్రభావం ఎక్కువ.

మూర్ఛ రోగ కారణాలు:

కేంద్ర నాడీమండల మెదడు సంబంధ రుగ్మతల్లో మూర్ఛ రోగం నాలుగవ ముఖ్య వ్యాధిగా గుర్తించబడి అనాదిగా మిలియన్ల ప్రజలను పట్టి పీడిస్తున్నది. భారత్‌లో 10 మిలియన్ల మూర్ఛరోగులు ఉన్నారని అంచనా (జనాభాలో దాదాపు ఒక శాతం). మన దేశంలో పేదరికం, సాంప్రదాయ నమ్మకాలు, మూఢవిశ్వాసాలు, ఆరోగ్య కేంద్రాలు అందుబాటులో లేకపోవడం, సుశిక్షితులైన ఆరోగ్య సిబ్బంది కొరత, ఆంటీ-ఎపిలెప్సీ ఔషధాల పట్ల అవగాహన లోపించడం లాంటి కారణాలతో మూర్ఛ రోగుల సంఖ్య పెరుగుతోంది. ఎపిలెప్సీ అనబడే మెదడుకు సంబంధించిన రుగ్మత(మెదడుకు గాయం, బ్రెయిన్ ట్యూమర్స్, మెదడుకు సూక్ష్మ జీవులు సోకడం)గా భావిస్తారు.

వైద్య విధానం:

ఎపిలెప్సీ వ్యాధికి చికిత్సలుగా శస్త్రచికిత్స, మరిజ్వానా/కన్నాబిస్ ఆధారిత ఔషధాలను వినియోగించడం ద్వారా మంచి ఫలితాలను పొందడం జరుగుతోంది. కొన్ని సందర్భాలలో ఎపిలెప్సీకి చికిత్సలు అందుబాటులో లేవని కూడా గమనించాలి. మరిజ్వానా/కన్నాబిస్ మాదకద్రవ్య ఔషధాలను పిల్లలకు, పెద్దలకు వాడడం పలు విమర్శలకు దారి తీస్తున్నది.

నివారణ మార్గాలు:

ఎపిలెప్సీల్లో 25 శాతం నివారించదగినవే అని నమ్మాలి. తలకు గాయాలు కాకుండా చూసుకోవడం, గర్భంలోని శిశువుల సంరక్షణ, జ్వరం వచ్చినపుడు శరీర ఉష్ణోగ్రత పెరగకుండా చూడడం, బిపి/షుగర్/స్థూలకాయాలను నియంత్రించుకోవడం, పొగాకు/ఆల్కహాల్ వాడకం తగ్గించు కోవడం, మెదడుకు సూక్ష్మజీవులు సోకకుండా జాగ్రత్త పడడం లాంటి చర్యలతో ఎపిలెప్సీని నివారించవచ్చని తెలుసు కోవాలి.

మూర్ఛరోగం పట్ల కుటుంబ పెద్దలు, యువత సంపూర్ణ అవగాహన కలిగి, ఎలాంటి అపోహలకు తావు లేకుండా, రోగులకు ధైర్యాన్ని అందిస్తూ ఎపిలెప్సీ రుగ్మతల కట్టడికి కృషి చేయాలి. పేదరికం, అధిక జనాభా, నిరక్షరాస్యత లాంటి తీవ్ర సమస్యలు ఉన్న భారత్ లాంటి దేశాల్లో మూర్ఛరోగం బహుభారంగా నిలుస్తున్నది. ఇలాంటి ఎపిలెప్సీ రుగ్మత పట్ల ముప్పేట సమూహిక దాడి చేద్దాం, ఆరోగ్య భారత నిర్మాణ యజ్ఞంలో భాగస్వామ్యం తీసుకుందాం.

– డా॥ బుర్ర మధుసూదన్ రెడ్డి
99497 00037

నో పేమెంట్.. నో వర్క్.. జీహెచ్ఎంసీలో కాంట్రాక్టర్ల ఆందోళన

హైదరాబాద్, మార్చి 25:జీహెచ్ఎంసీ పరిధిలో పలు సివిల్ ఇంజనీరింగ్ వర్క్ ల ద్వారా నగర అభివృద్ధిలో పాలుపంచుకున్న కాంట్రాక్టర్లు ఉద్యమానికి సిద్ధమయ్యారు. గత ఏడాది ఆగస్టు నుంచి పెండింగ్ లో ఉన్న బిల్లుల బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ, ప్రధాన కార్యాలయం ఎదుట ఆందోళన నిర్వహించారు. పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ, అధికారుల వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫైనాన్స్ అడిషనల్ కమిషనర్ కెనడీకి వ్యతిరేకంగా నినాదాలతో హోరెత్తించారు. స్పందించిన కమిషనర్ డా.డీఎస్.లోకేశ్ కుమార్ మార్చి నెలాఖరు లోగా సెప్టెంబర్ వరకు ఉన్న బకాయిలు చెల్లిస్తామని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఏప్రిల్ నెలలో డిసెంబర్ వరకు బిల్లుల చెల్లింపునకు హామీ ఇవ్వడంతో కాంట్రాక్టర్లు ఆందోళన విరమించారు.

దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి.. ఆల్ ట్రేడ్ యూనియన్ల పిలుపు

వరంగల్, మార్చి 25: మార్చి 28, 29వ తేదీల్లో జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని ఆల్ ట్రేడ్ యూనియన్ ఆధ్వర్యంలో వరంగల్ రైల్వే స్టేషన్ నుంచి పోచమ్మ మైదాన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఏ ఐ టి యూ సి జిల్లా కార్యదర్శి గన్నారం రమేష్, సి ఐ టి యు జిల్లా సహాయ కార్యదర్శి ముక్కెర రామస్వామి, టీఆర్ఎస్వెవి జిల్లా అధ్యక్షుడు భోగి సురేష్ , ఐఎఫ్టియు జిల్లా కార్యదర్శి గంగుల దయాకర్, ఐ ఎన్ టి యు సి జిల్లా కార్యదర్శి పుల్ల రమేష్ పాల్గొన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం నరేంద్ర మోడీ నాయకత్వంలో భారతదేశాన్ని పెట్టుబడిదారులకు, బహుళజాతి కంపెనీలకు తాకట్టు పెట్టే విధంగా ప్రయత్నం చేస్తోందని యూనియన్ లీడర్లు అన్నారు. జాతీయ సహజ వనరులను ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా స్వదేశీ, విదేశీ కార్పొరేట్లకు అమ్మేస్తున్నారని విమర్శించారు. రెండు సంవత్సరాల నుండి కొవిడ్ సంక్షోభంలో కార్మికులు సామాన్య ప్రజలు బతుకులు అతలాకుతలమైనా ఆదుకునేందుకు ప్రభుత్వం శ్రద్ధ చూపలేదన్నారు. నిత్యావసర సరుకుల ధరలు పెంచి ప్రజల కొనుగోలు శక్తి లేకుండా బిజెపి చేస్తుందని మండిపడ్డారు.

పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కో డ్ లుగా విభజించి పెట్టుబడిదారుల కోసం, కార్పొరేట్ శక్తుల కోసం , అదాని, అంబానీ లాభాల కోసం నిర్వీర్యం చేస్తూ.. కార్మిక వర్గాన్ని బానిసత్వంలోకి నెట్టే విధంగా బిజెపి ప్రభుత్వం కంకణం కట్టుకుందని కార్మిక సంఘాల నేతలు అన్నారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా జరుగే సమ్మెలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ఆల్ ట్రేడ్ యూనియన్ నాయకులు ఇనుముల శ్రీనివాస్, ఎండి మహిబుబ్ పాషా, గున్నాల ప్రభాకర్, ఎం డి బషీర్. గాదె కుమార్, జీవన్, అనీల్, సంజీవ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణలో కరెంట్ చార్జీల పెంపుపై బీజేపీ శ్రేణుల నిరసన

కరీంనగర్ , మార్చి 25: (నేటినిజం ప్రతినిధి): తెలంగాణలో కరెంట్ చార్జీల పెంపుకు నిరసనగా బిజెపి రాష్ట్ర శాఖ పిలుపుమేరకు కరీంనగర్ లోని విద్యుత్ ఎస్.ఈ కార్యాలయం ఎదుట బీజేపీ శ్రేణులు ధర్నా కార్యక్రమం చేపట్టింది. పెంచిన విద్యుత్ చార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని బీజేపీ శ్రేణులు ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ సర్కార్ సామాన్య ప్రజానీకాన్ని అడ్డగోలుగా దోచు కుంటుందని ఆరోపించారు. విద్యుత్ పై అనాలోచిత నిర్ణయాలు, విధానాలు, డిస్కంలు దివాలా తీయడానికి కారణమైయ్యారని మండిపడ్డారు. కెసిఆర్ ప్రభుత్వ వ్యవహార శైలి సామాన్య ప్రజలకు శాపంగా మారి కరెంట్ షాక్ తగిలే విధంగా ఉందని విమర్శించారు.

సుజ్లామ్ 2.0 ప్రచారాన్ని ప్రారంభించిన కేంద్ర జల శక్తి మంత్రి

న్యూఢిల్లీ, మార్చి 25:కేంద్ర జలశక్తి మంత్రి శ్రీ గజేంద్ర సింగ్ షెకావత్ గ్రేవాటర్ మేనేజ్‌మెంట్ కోసం సుజలామ్ 2.0 ప్రచారాన్ని నిన్న ప్రపంచ నీటి దినోత్సవం, 2022ని పురస్కరించుకుని జలశక్తి మంత్రిత్వ శాఖ డ్రింకింగ్ వాటర్ అండ్ శానిటేషన్ (ఆఆచిూ) నిర్వహించిన వర్చువల్ ఈవెంట్‌లో ప్రారంభించారు. (ఓ/నీ) జల్ శక్తి మంత్రిత్వ శాఖ, ఓ/నీ గ్రామీణాభివృద్ధి, ఓ/నీ మహిళలు ఉ శిశు అభివృద్ధి, ఓ/నీ యువజన వ్యవహారాలు మరియు క్రీడలు, ఓ/నీ గిరిజన వ్యవహారాలు, ఆరోగ్యం మరియు కుటుంబ సంక్షేమం, ఓ/నీ విద్య, ఓ/నీ పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పు మరియు ఓ/నీ పంచాయితీ రాజ్, గ్రేవాటర్ మేనేజ్‌మెంట్ అనే 9 మంత్రిత్వ శాఖలు సంయుక్త సలహాపై సంతకం చేశాయి. వీరి స్థాయిలో నేరుగా సంబంధం ఉన్న వారందరితో కలయిక నమూనా ఆధారంగా కార్యక్రమం అమలులో ఎలా చేపట్టబడుతుంది అనేది పర్యవేక్షిస్తారు.

సుజ్లామ్ 2.0 ప్రచారాన్ని ప్రారంభించిన సందర్భంగా కేంద్ర మంత్రి మాట్లాడుతూ, "ఈ సంవత్సరం థీమ్ 'భూగర్భ జలాలు: అదృశ్యాన్ని దృశ్యనీయంగా చేయడం'. ఇది ముఖ్యమైనది మాత్రమే కాదు, సమయానుకూలమైనది కూడా. భూగర్భ జలాలను మనం చూడలేకపోవచ్చు కానీ దాని ప్రభావం ప్రతిచోటా కనిపిస్తుంది! ఈ ముఖ్యమైన అంశంపై దృష్టి కేంద్రీకరించడానికి, ప్రజల భాగస్వామ్యం ద్వారా గ్రేవాటర్‌ను నిర్వహించాలనే లక్ష్యంతో నా మంత్రిత్వ శాఖ "సుజ్లామ్ 2.0" ప్రచారాన్ని ప్రారంభిస్తోంది. ప్రచారం కింద, మేము సంఘాలను, పంచాయతీలు, పాఠశాలలు, అంగన్‌వాడీ వంటి మా నంన్థలను గ్రేవాటర్ నిర్వహణను చేపట్టేందుకు సమీకరించాలని ప్లాన్ చేస్తున్నాము. గ్రేవాటర్ ఉత్పత్తి చేయబడిన చోట ఉత్తమంగా నిర్వహించబడుతుంది మరియు అది పేరుకుపోవడానికి మరియు స్తబ్దుగా ఉండటానికి అనుమతించబడితే, అది ఒక ప్రధాన నిర్వహణ మరియు మౌలిక సదుపాయాల సవాలుగా మారుతుంది. గృహ మరియు కమ్యూనిటీ సోక్ పిట్‌ల నిర్మాణం ద్వారా గ్రేవాటర్ అత్యంత సముచితమైన స్థానిక స్థాయిలో నిర్వహిస్తున్నారని నిర్ధారించడానికి మా ఖఖీఎలు ప్రజలతో కలిసి పని చేస్తారు.

కేంద్ర మంత్రి ఇంకా మాట్లాడుతూ, ''గ్రేవాటర్ మేనేజ్‌మెంట్ కోసం కార్యకలాపాలను అమలు చేయడానికి నిధులను ూఃఓ-ఉ ఫేజ్ ఎఎ నుండి లేదా 15వ ఫైనాన్స్ కమిషన్ బైడ్-గ్రాంట్స్ లేదా ఓఉఔఖీఇఉూ ద్వారా లేదా అందరి కలయిక ద్వారా పొందవచ్చు. ఈ ప్రచారంలో ప్రజలు సామూహిక పరిస్థితిని అంచనా వేయడం, గ్రేవాటర్ నిర్వహణ కార్యకలాపాలను ప్లాన్ చేయడం మరియు అమలు చేయడం వంటివి చూస్తారు. గ్రేవాటర్ మేనేజ్‌మెంట్ యొక్క ప్రాముఖ్యతను ప్రాచుర్యంలోకి తెచ్చేందుకు మరియు సామూహిక కమ్యూనిటీ చర్యను సమీకరించడానికి ఎఇఅ ప్రయత్నాలు రాష్ట్ర, జిల్లా మరియు స్థానిక స్థాయిలో చేపడతారు. స్థానిక స్థాయిలో సుజ్లామ్ 2.0 ప్రచారాన్ని తీవ్రతరం చేయాలని నా ఖఖీఎ ఉ ఎచిూఅ సభ్యులు, స్వచ్ఛ గ్రాహీలు, ూఆఉ నాయకులందరిని నేను కోరుతున్నాను.

శ్రీ నికోలస్ ఓస్బర్ట్, చీఫ్ వాటర్ ఉ శానిటేషన్ జఐఎఅఇఉ తన స్వాగత ప్రసంగంలో గ్రేవాటర్ మేనేజ్‌మెంట్‌పై ప్రపంచ దృక్పథాన్ని పంచుకున్నారు. ప్రపంచ వ్యాప్తంగా 2.2 బిలియన్ల మంది ప్రజలు నీటి సమస్యను ఎదుర్కొంటున్నారని ఆయన అన్నారు. సుస్థిర అభివృద్ధి లక్ష్యం 6 సురక్షితమైన మరియు స్వచ్ఛమైన తాగునీరు మరియు పారిశుద్ధ్యానికి సార్వత్రిక ప్రాప్యతను అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. నేడు, భారత ప్రభుత్వం ఆధ్వర్యంలోని అనేక మంత్రిత్వ శాఖలు నీటి వనరుల స్థిరత్వం కోసం రోడ్ మ్యాప్‌ను సిద్ధం చేసేందుకు కలిసి వచ్చాయి. ఇది చాలా సంతోషకరమైనది. గ్రేవాటర్ నిర్వహణపై ప్రభుత్వం దృష్టి సారించింది. భారతదేశంలో ప్రతిరోజూ 31 బిలియన్ లీటర్ల గ్రే వాటర్ ఉత్పత్తి అవుతుందని అంచనా. నీటిని సంరక్షించడానికి స్థిరమైన ప్రవర్తనా పద్ధతులను అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉంది.

శ్రీమతి విని మహాజన్, డ్రింకింగ్ వాటర్ ఉ శానిటేషన్ సెక్రటరీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఇండియన్ కాంటెక్స్ట్‌పై మాట్లాడుతూ, "పెరుగుతున్న జనాభా మరియు వాతావరణ మార్పులతో నీటిపై ఉన్న ప్రాముఖ్యత మరియు ఒత్తిడిని ప్రతి ఒక్కరూ గ్రహించినందున మేము తొమ్మిది మంత్రిత్వ శాఖల నుండి మద్దతును పొందడం విశేషం. ఆగస్టు 2019లో ప్రారంభించినప్పటి నుండి జల్ జీవన్ మిషన్ కింద 6 కోట్ల కుళాయి నీటి కనెక్షన్‌లు అందిస్తున్నారు. దేశంలోని మొత్తం 9.24 కోట్ల కుటుంబాలకు కుళాయిల ద్వారా నీటి సౌకర్యం ఉంది. ప్రస్తుత పరిస్థితుల్లో, గ్రామీణ గృహాల నుండి చాలా నీరు ప్రవహిస్తుంది. సుజ్లామ్ 2.0 ప్రచారం కింద, 6 లక్షలకు పైగా గ్రామాలు ఘన మరియు ద్రవ వ్యర్థాల నిర్వహణపై తీవ్రమైన కార్యాచరణను చూస్తాయని నేను విశ్వసిస్తున్నాను. 2024 నాటికి ప్రతి గ్రామీణ ఇంటికీ కుళాయి నీటి కనెక్షన్‌ను అందించాలనే లక్ష్యంతో జల్ జీవన్ మిషన్ కింద పెద్ద సంఖ్యలో గ్రామాలు 100% సంతృప్తతను సాధించడంతో, గ్రామాల్లో ఉత్పత్తి అయ్యే గ్రే వాటర్ నిర్వహణపై దృష్టి పెట్టాల్సిన సమయం ఆసన్నమైంది.

జలశక్తి మంత్రిత్వ శాఖలోని జలవనరుల శాఖ కార్యదర్శి శ్రీ పంకజ్ కుమార్ మాట్లాడుతూ, "భూగర్భ జలాలు అవసరమైనప్పుడు ఉపయోగించుకునే ఒక రిజర్వాయర్‌గా పనిచేస్తాయి. అయితే క్రమమైన వ్యవధిలో వాటిని తిరిగి నింపాల్సిన అవసరం ఉంది. నీటి ఎద్దడి ఉన్న జిల్లాలను కవర్ చేయడానికి 2019 లో జల శక్తి అభియాన్ ప్రారంభించారు. 2021 లో ప్రధాన మంత్రి అన్ని గ్రామీణ మరియు పట్టణ జిల్లాలకు తీసుకువెళ్లారు. 2022లో, జల శక్తి అభియాన్ మార్చి 29, 2022న ప్రారంభమవుతుంది. డిపార్ట్‌మెంట్ కింద మరో కార్యక్రమం అటల్ భుజల్ యోజన. ఇది 7 రాష్ట్రాల్లోని ఎంపిక చేసిన ప్రాంతాల్లో అమలు చేస్తారు. దీనిలో ప్రజలు తమ నీటి భద్రత ప్రణాళికను ఎలా పొందుతున్నారు అనే వివరాలను సిద్ధం చేస్తారు. నీరు, వినియోగిస్తున్న నీటి పరిమాణం, వర్తించే నీటి సంరక్షణ పద్ధతి మరియు దాని వినియోగాన్ని ఎలా నియంత్రించవచ్చు. గ్రామీణ ఇళ్ల నుంచి ఉత్పత్తి అయ్యే గ్రే వాటర్‌ను సరిగ్గా నిర్వహించాలి, లేకుంటే అది పెద్ద సమస్యగా మారుతుంది.

శ్రీ నాగేంద్ర నాథ్ సిన్హా, సెక్రటరీ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ మినిస్ట్రీ, "ప్రచారాన్ని అమలు చేస్తున్నప్పుడు, మునుపటి కార్యక్రమాల నుండి నేర్చుకున్న విషయాలను పునఃపరిశీలించడం చాలా ముఖ్యం. మహారాష్ట్రలోని గిరిజన జిల్లా అయిన నందుర్‌బార్‌లో పెద్ద సంఖ్యలో సోక్‌పిట్‌లను నిర్మించడం ద్వారా వారు పర్యావరణం మరియు పర్యావరణ ప్రయోజనాలతో పాటు మలేరియా, డెంగ్యూ మరియు ఇతర నీరు మరియు వెక్టర్ ద్వారా సంక్రమించే వ్యాధుల సంభవనీయతను తగ్గించగలిగారు. ప్రతి ఇంటిలో కుళాయి నీటి లభ్యత తర్వాత పెద్ద మొత్తంలో నీరు ఉత్పత్తి అవుతుంది కాబట్టి గ్రామీణ వర్గాలలో అవగాహన కల్పించడం చాలా ముఖ్యం. గ్రామాల అభివృద్ధికి సంబంధించిన సామాజిక సమస్యలలో భాగమైనందున మాతో అనుబంధించబడిన స్వయం-సహాయ సమూహాల (ూఉఉలు) నుండి నేను మద్దతును అందిస్తాను. గ్రామాల్లో చేపట్టిన నీరు, పారిశుద్ధ్య సమస్యపై సమీక్షించాలన్నారు. ప్రస్తుతం మేము ప్రచార కార్యకలాపాలకు మద్దతునిచ్చే 8 కోట్ల మంది మహిళా సభ్యుల నెట్‌వర్క్‌ను కలిగి ఉన్నాము. ఓఉఔఖీఇఉూ షెడ్యూల్ 1 పారా 4 కింద సోక్‌పిట్‌ల నిర్మాణం, గ్రేవాటర్ ట్రీట్‌మెంట్ కోసం స్థిరీకరణ చెరువులు, డ్రైనేజీ మరియు వరద మార్గాల మరమ్మతులకు సంబంధించిన పనులను పెద్ద ఎత్తున చేపట్టింది. 23 లక్షల సోక్‌పిట్‌లు, 48 లక్షల సాలిడ్ అండ్ లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ స్ట్రక్చర్‌లు మరియు 1 లక్ష అంగన్‌వాడీ కేంద్రాలకు మరుగుదొడ్లు అందించబడ్డాయి, వీటి కోసం కాలక్రమేణా 26,000 కోట్లు ఖర్చు చేశారు. ఓఉఔఖీఇఉూ అనేది డిమాండ్-ఆధారిత కార్యక్రమం మరియు కమ్యూనిటీకి అవగాహన కల్పిస్తే, గ్రామాల్లో నీరు ఉ పారిశుద్ధ్యానికి సంబంధించిన పనులు చేపట్టాలి.

మహిళా మరియు శిశు అభివృద్ధి మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ ఇందేవర్ పాండే ఈ కార్యక్రమంలో ప్రసంగిస్తూ, "దేశంలో 14 లక్షలకు పైగా అంగన్‌వాడీ కేంద్రాలు ఉన్నాయి. ఇవి క్లిష్టమైన పోషకాహారం మరియు బాల్య సంరక్షణను అందిస్తున్నాయి. ఇక్కడ 0-6 సంవత్సరాల వయస్సు గల పిల్లలు మరియు గర్భిణులు మరియు పాలిచ్చే తల్లులు అనుబంధ భోజనం పొందుతారు. ఇందులో 12.23 లక్షల అంగన్‌వాడీ కేంద్రాలు (ంచిఅ) స్వచ్ఛమైన తాగునీరు అందించబడ్డాయి మరియు వీటిలో ఎక్కువ భాగం జల్ జీవన్ మిషన్ కింద ఉన్నాయి. అదేవిధంగా, 11.02 లక్షల ంచిఅలలో పారిశుద్ధ్య సౌకర్యాలు ఉన్నాయి. వీటిలో స్వచ్ఛ భారత్ మిషన్ - గ్రామీణ్ కింద ప్రధాన పనులు జరిగాయి. ఇది శిశు మరియు మాతా శిశు మరణాల రేటును తగ్గించడంలో ప్రధాన పాత్ర పోషించింది. ంచిఅలలో దాదాపు 4.68 లక్షల కిచెన్ గార్డెన్‌లు ఉన్నాయి. శుద్ధి చేయబడిన గ్రేవాటర్ ఈ కిచెన్ గార్డెన్స్‌కు నీరందించడానికి ఉపయోగించవచ్చు.

"మార్పుకు కారకులుగా, దేశంలోని యువత ప్రవర్తనలో మార్పు తీసుకురావడంలో మరియు నీటి సంరక్షణ కార్యకలాపాలకు నాయకత్వం వహించడంలో అత్యంత ముఖ్యమైన పాత్రను కలిగి ఉండవచ్చు. జాతీయ సేవా పథకం (ఔూ) మరియు జాతీయ యువ కేంద్ర సంఘటన్ (ఔజఖూ) వాలంటీర్లు గతంలో నీటి సంరక్షణపై మా 1.33 లక్షల న్యాయవాద కార్యకలాపాలను నిర్వహించారు మరియు సమాజాన్ని చైతన్యవంతం చేయడానికి 16.15 లక్షల కార్యకలాపాలు చేపట్టారు. సుజ్లామ్ 1.0ని జన ఆందోళనగా మార్చేందుకు చేపట్టిన కార్యక్రమాల్లో 61 లక్షల మంది యువ నాయకులు పాల్గొన్నారు.

గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ అనిల్ కుమార్ ఝా ఈ కార్యక్రమంలో ప్రసంగిస్తూ, "ఆశాత్మక జిల్లాల్లో 36,000 పైగా గిరిజన గ్రామాలు ఉన్నాయి. వారి మనుగడ కూడా వ్యవసాయం మరియు అటవీ ఉత్పత్తులపై ఆధారపడి ఉన్నందున వారికి తాగునీటికి అత్యంత ప్రాధాన్యత ఉంది. గిరిజన జనాభాకు విద్యా కేంద్రాలుగా అనేక ఆశ్రమశాలలు మరియు నవోదయ విద్యాలయాలు ఉన్నాయి. గిరిజన జనాభా వారి నీటి అవసరాల కోసం ఎక్కువగా సహజ నీటి బుగ్గలపై ఆధారపడి ఉంటుంది. మేము ఈ స్ప్రింగ్‌ల అట్లాస్‌ను సిద్ధం చేస్తున్నాము మరియు నీటి వనరులను బలోపేతం చేయడంలో ఆఆచిూ చేస్తున్న ప్రయత్నాలను అభినందిస్తున్నాము మరియు సుజ్లామ్ 2.0 ప్రచారం క్రింద కార్యకలాపాలలో పాల్గొంటాము.

విద్యా మంత్రిత్వ శాఖలోని పాఠశాల విద్య మరియు అక్షరాస్యత విభాగం కార్యదర్శి శ్రీమతి అనితా కర్వాల్ మాట్లాడుతూ, "సుజ్లామ్ 2.0 ప్రచారంలో భాగంగా, పాఠశాలలు గ్రేవాటర్ మేనేజ్‌మెంట్ ఆస్తులను సృష్టించడం మరియు నిర్వహించడం మాత్రమే కాకుండా, స్థిరమైన నీరు మరియు పారిశుద్ధ్యానికి అంబాసిడర్‌లుగా వ్యవహరించడం ద్వారా పిల్లలు మరియు యువతలో అవగాహన కల్పించడం మరియు ప్రవర్తన మార్పును ప్రోత్సహించడం కోసం కేంద్రంగా కూడా పనిచేస్తాయి.

ఈ సందర్భంగా ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీ రాజేష్ భూషణ్ మాట్లాడుతూ, "జాతీయ ఆరోగ్య మిషన్ (ఔఉఓ), ఓఉఔఖీఇఉూ మరియు 15వ ఆర్థిక సంఘం కింద ఉన్న నిధులను ఆరోగ్య సంరక్షణ కేంద్రాలలో గ్రేవాటర్ శుద్ధి చేయడానికి ఉపయోగించవచ్చు మరియు శుద్ధి చేసిన నీటిని భూగర్భ జలాలను రీఛార్జ్ చేయడానికి తిరిగి ఉపయోగించుకోవచ్చు. వాటర్ హార్వెస్టింగ్ నిర్మాణాలు కొత్త ఆరోగ్య సంరక్షణ భవనాలలో అంతర్భాగంగా ఉండాలి.

పర్యావరణం, అటవీ మరియు వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ కార్యదర్శి శ్రీమతి లీనా నందన్ మాట్లాడుతూ, "నీటి వినియోగాన్ని ఆప్టిమైజ్ చేయడం కోసం రీఛార్జ్ చేయడం, పునర్వినియోగం మరియు రీసైక్లింగ్ చేయడంలో మా సహకారానికి మేము హామీ ఇస్తున్నాము. భుజం భుజం కలిపి నిలబడి నీటి నిర్మాణాలను రీఛార్జ్ చేసే నిబద్ధతను పునరుద్ఘాటించాల్సిన సమయం ఇది.

ఈ కార్యక్రమంలో పంచాయితీ రాజ్ శాఖ కార్యదర్శి శ్రీ సునీల్ కుమార్ ప్రసంగిస్తూ, ''10,000 గ్రామ పంచాయతీలు నీటి ఎద్దడితో ఉన్నాయి. అటల్ భుజల్ యోజన కింద, 2 లక్షల గ్రామ పంచాయతీలు నీటి సంరక్షణ ప్రణాళికను అభివృద్ధి చేశాయి. వీటిని గ్రామ పంచాయతీ అభివృద్ధి ప్రణాళిక (ఉ ఖఆఖ)తో అనుసంధానం చేయాలి. మంత్రిత్వ శాఖలు ఆఆచిూ యొక్క ప్రయత్నాలలో చేరాలి మరియు నీటి సంరక్షణ లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడాలి.

కార్యక్రమంలో యాడఓఆ, జల్ జీవన్ మిషన్ ఉ స్వచ్ఛ్ భారత్ మిషన్, శ్రీ అరుణ్ బరోకా మాట్లాడుతూ, "ఆఆచిూ తన కార్యకలాపాలను వృత్తాకార ఆర్థిక వ్యవస్థలో గ్రేవాటర్ ట్రీట్‌మెంట్ ద్వారా పోషించే ముఖ్యమైన పాత్రను హైలైట్ చేస్తూ, 3 ఖీ అంటే తగ్గించు, పునర్వినియోగం మరియు రీఛార్జ్. వాతావరణ మార్పులను తగ్గించే ప్రయత్నాలలో మాత్రమే కాకుండా స్థిరమైన నీటి సరఫరాలో కూడా భూగర్భ జలాలు ముఖ్యమైనవి. స్వచ్ఛ భారత్ మిషన్ ఇప్పుడు దాని అమలులో రెండవ దశలో ఉంది. దీని కింద ఇప్పటివరకు 48,376 గ్రామాలు బహిరంగ మలవిసర్జన రహితంగా ప్రకటించారు. 56,449 గ్రామాలు సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ (ూచిఓ) మరియు 31,095 గ్రామాలు లిక్విడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ ఏర్పాటును కలిగి ఉన్నాయి. సుజ్లామ్ 1.0 ప్రచారం కింద 12,78,379 గృహాలు మరియు కమ్యూనిటీ సోక్ పిట్‌లు నిర్మించబడ్డాయి.

సుజ్లామ్ 2.0 ప్రచారం గురించి శ్రీ అరుణ్ బరోకా మాట్లాడుతూ, "ూఃఓ(ఉ) ఫేజ్ ఎ కింద సాధించిన విజయాన్ని నిలబెట్టుకోవడానికి మరియు ఘన మరియు ద్రవ వ్యర్థ పదార్థాల నిర్వహణ కోసం ఏర్పాట్లు చేయడం ద్వారా గ్రామాల్లో సంపూర్ణ పరిశుభ్రతను నిర్ధారించడానికి, సుజ్లామ్ 2.0 ప్రచారం ప్రారంభించాం. పంచాయితీ ఫర్, ఆరోగ్య సంరక్షణ సౌకర్యాలు, పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు (ంచిఅలు), కమ్యూనిటీ కేంద్రాలు మరియు ఇతర ప్రభుత్వ సంస్థలలో సంస్థాగత స్థాయి గ్రేవాటర్ నిర్వహణ ఆస్తుల సృష్టిపై ప్రచారం దృష్టి సారిస్తుంది. వ్యక్తిగత మరియు కమ్యూనిటీ గ్రేవాటర్ నిర్వహణ ఆస్తుల సృష్టిని ప్రోత్సహిస్తాం. అన్ని రాష్ట్రాలు మరియు స్థానిక కమ్యూనిటీల క్రియాశీల భాగస్వామ్యంతో ఆగస్టు 2021లో ప్రారంభమైన సుజ్లామ్ 1.0 ప్రచారంలో గొప్ప విజయాన్ని సాధించారు. దేశవ్యాప్తంగా గృహ మరియు కమ్యూనిటీ స్థాయిలో 1 మిలియన్ కంటే ఎక్కువ సోక్ పిట్‌లు నిర్మితమయ్యాయి. "

గ్రేవాటర్ మేనేజ్‌మెంట్‌పై సాంకేతి

తెలంగాణ రైతులను కేసీఆర్ మోసం చేస్తున్నారు: కిషన్‌రెడ్డి

హైదరాబాద్, మార్చి 25:తెలంగాణ రైతులను సీఎం కేసీఆర్ మోసం చేస్తున్నారని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి దుయ్యబట్టారు. శుక్రవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కేంద్రంపై దుష్ప్రచారం చేస్తూ కేసీఆర్ రాజకీయపబ్బం గడుపుతున్నారని ధ్వజమెత్తారు. బాయిల్డ్ రైస్ ఇవ్వబోమని రాష్ట్ర ప్రభుత్వమే చెప్పిందని తెలిపారు. రాజకీయ స్వార్థం కోసమే టీఆర్ఎస్ ఇలా చేస్తోందని, కుటుంబ రాజకీయాల కోసం ప్రజలను బలి చేయొద్దని సూచించారు. గతేడాది ధాన్యం సేకరణకు కేంద్రం రూ.26,640 కోట్లు ఖర్చుచేసిందని, చివరి గింజా వరకు కేంద్రమే కొనుగోలు చేస్తుందని చెప్పారు. రైతులను కేసీఆర్ కావాలనే రెచ్చగొడుతున్నారని తప్పుబట్టారు. ఎమ్మెల్యే ఈటల రాజేందర్ గెలుపుతో కేసీఆర్ దిగజారి ప్రవర్తిస్తున్నారని కిషన్‌రెడ్డి తప్పుబట్టారు.

చలాన్ల రాయితీ పొడిగింపు ఆలోచన లేదు: సీపీ రంగనాథ్

హైదరాబాద్, మార్చి 25: ట్రాఫిక్ చలాన్ల రాయితీ ఆఫర్‌కు భారీ స్పందన లభిస్తోందని ట్రాఫిక్ జాయింట్ సీపీ రంగనాథ్ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన ఇక్కడ మీడియాతో మాట్లాడుతూ ఇప్పటి వరకు 1.85 కోట్ల ట్రాఫిక్ చలాన్లు క్లియర్ అయ్యాయని, చలాన్ల ద్వారా రూ.190 కోట్లు వసూలు అయినట్లు చెప్పారు. ఈనెల 31 వరకే చలాన్ల రాయితీ అవకాశం ఉందన్నారు. చలాన్ల రాయితీ పొడిగిస్తారా? అన్న మీడియా ప్రశ్నకు సమాధానంగా అలాంటి ఆలోచన లేదని స్పష్టం చేశారు. ఏప్రిల్ నుంచి ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే చార్జిషీట్లు వేస్తామని సీపీ రంగనాథ్ తెలిపారు.

ఖైరతాబాద్ చౌరస్తాలో బీజేపీ ధర్నా

హైదరాబాద్, మార్చి 25: విద్యుత్ ఛార్జీల పెంపుకు వ్యతిరేకంగా ఖైరతాబాద్ చౌరస్తాలో బీజేపీ ధర్నాకు దిగింది. టీఆర్ఎస్ ప్రభుత్వం, సీఎం కేసీఆర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. విద్యుత్ ఛార్జీల పెంపు నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. బీజేపీ సీనియర్ నేత చింతల, సిటీ బీజేపీ నాయకులు, పార్టీ శ్రేణులు ధర్నాలో పాల్గొన్నారు. కాగా బీజేపీ నేతల ధర్నాను పోలీసులు అడ్డుకోవడంతో పోలీసులు, బీజేపీ శ్రేణుల మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది.

ఆ ప్రయత్నాలను కేంద్రం మానుకోవాలి: గుత్తా

నల్గొండ, మార్చి 25:: రెండో సారి శాసన మండలి చైర్మన్‌గా ఎన్నుకున్నందుకు గుత్తా సుఖేందర్ రెడ్డి అందరికీ ధన్యవాదాలు తెలిపారు. ధాన్యం కొనుగోలుపై రాష్ట్రంలో గందరగోళం సృష్టించే ప్రయత్నాలు కేంద్రం మానుకోవాలన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు సమస్య పరిష్కారానికి కేంద్ర ప్రభుత్వం మార్గం చూపించాలని డిమాండ్ చేశారు. దేశంలో ఉన్న రైతులందరినీ కాపాడాల్సిన బాధ్యత కేంద్రంపైనే ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై కక్ష పూరిత విధానాన్ని మార్చుకుని, పంజాబ్‌లో మాదిరిగానే తెలంగాణలో ధాన్యం కొనుగోలు చేయాలని గుత్తా సుఖేందర్ రెడ్డి డిమాండ్ చేశారు.

హరితహారానికి ప్రణాళికా బద్ధంగా చర్యలు

హైదరాబాద్, మార్చి 25: హరితహారాన్ని విజయవంతం చేసేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ యూబీడీ అడిషనల్ కమిషనర్ కృష్ణ, కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ వి.మమత లు అన్నారు. గురువారం కూకట్‌పల్లి జోన్ ఆఫీస్‌లో హరితహారంపై నిర్వహించిన సమీక్షలో కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ వి.మమత, జీహెచ్ఎంసీ యూబీడీ అడిషనల్ కమిషనర్ కృష్ణ, యూబీడీ డైరెక్టర్ శ్రీనివాస్‌రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జోన్ పరిధిలోని ఐదు సర్కిళ్లలో విరివిగా మొక్కలు నాటేందుకు సిద్ధం కావాలన్నారు. వార్డుల వారీగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఖాళీ ప్రదేశాలు, రోడ్ల పక్కన మొక్కలు నాటాలన్నారు. చెరువు పరిసరాలను మొక్కలతో సుందరీకరణ చేయాలని, మల్టీలేయర్ ప్లాంటేషన్‌పై దృష్టిసారించాలన్నారు. నర్సరీలలో మొక్కలను ప్రజలకు పంపిణీ చేయడంతో పాటు వాటిని నాటి సంరక్షించేలా అవగాహన కల్పించాలన్నారు. హరితహారంలో మొక్కలు నాటే ఉద్యమంలో ప్రజలందరినీ భాగస్తులు చేయాలన్నారు. కార్యక్రమంలో ఉప కమిషనర్లు రవీందర్‌కుమార్, ప్రశాంతి, మంగతాయారు, నాగమణి, యూబీడీ సర్కిల్ మేనేజర్లు, సిబ్బంది ఉన్నారు.

ఆహ్వానము
జివిఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్
ప్రపంచ రికార్డులు నెలకొల్పిన శ్రీ త్యాగరాయ గానసభ

శ్రీ జన్నాభట్ల నరసింహప్రసాద్ రచించిన "జీవనది" కథలు, నాటిక సంపుటి ఆవిష్కరణ మరియు శ్రీ గుదిబండి వెంకటరెడ్డి, శ్రీ వి.వి. రాఘవరెడ్డి గార్లకు అంకితోత్సవం

కృతి స్వీకర్తలు

శ్రీ గుదిబండి వెంకటరెడ్డి

శ్రీ వి.వి. రాఘవరెడ్డి

ముఖ్య అతిథి : ప్రొ॥ ముదిగొండ శివప్రసాద్, చారిత్రక నవల చక్రవర్తి
సభాధ్యక్షులు : శ్రీ పాత్తూరి సుబ్బారావు, సంపాదకులు, సాహితీకిరణం
సభా ప్రారంభం : శ్రీ కళా వి.వి.ఎస్. జనార్ధనమూర్తి, అధ్యక్షులు, శ్రీ త్యాగరాయ గానసభ
అతిథుల సత్కారం : శ్రీ బైస దేవదాసు, సంపాదకులు, నేటినిజం
పుస్తక సమీక్ష : శ్రీ పెద్దూరి వెంకటదాసు, కథా రచయిత
స్పందన : శ్రీ జన్నాభట్ల నరసింహప్రసాద్, శ్రీ గుదిబండి వెంకటరెడ్డి, శ్రీ వి.వి. రాఘవరెడ్డి

సాంస్కృతిక కార్యక్రమాలు: లలిత సంగీత విభావరి
సమర్పణ: శ్రీ శ్యామ గాయత్రి మ్యూజిక్ అకాడమి స్థాపకురాలు
సంగీతగురువు శ్రీమతి చిల్లా శివపార్వతి శిష్య బృందం మరియు
దేశభక్తి గీతాలు: గానం: శ్రీమతి జన్నాభట్ల లక్ష్మీకామేశ్వరి

తేది: 29-03-2022, మంగళవారం, సాయంత్రం 5:30 గంటలకు
కళా సుబ్బారావు కళావేదిక (శ్రీ త్యాగరాయ గానసభ), చిక్కడపల్లి, హైదరాబాద్.

గుదిబండి వెంకటరెడ్డి, వి.వి. రాఘవరెడ్డి
జివిఆర్ ఆరాధన కల్చరల్ ఫౌండేషన్
శ్రీమతి కళా శారదా దీక్షితులు
ప్రధాన కార్యదర్శి, శ్రీ త్యాగరాయ గానసభ

వ్యవసాయ మరియు రైతుల సంక్షేమంపై ఏర్పాటైన పార్లమెంటరీ కన్సల్టేటివ్ కమిటీ సమావేశం

న్యూఢిల్లీ, మార్చి 25:వ్యవసాయ మరియు రైతుల సంక్షేమం పై ఏర్పాటైన పార్లమెంటరీ కన్సల్టేటివ్ కమిటీ 2022 మార్చి 23న సమావేశం అయ్యింది. కిసాన్ క్రెడిట్ కార్డు పథకాన్ని మరింత పటిష్టంగా సమర్థంగా అమలు చేసేందుకు అమలు చేయాల్సిన చర్యలను సమావేశంలో చర్చించారు.

సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడిన కేంద్ర వ్యవసాయం, రైతు సంక్షేమ శాఖ మంత్రి శ్రీ నరేంద్ర సింగ్ తోమర్ రైతులందరికీ కిసాన్ క్రెడిట్ కార్డు పథకాన్ని అందుబాటులోకి తీసుకొచ్చేందుకు కేంద్రం చర్యలు తీసుకుంటుందని తెలిపారు. మిగిలిపోయిన పీఎం కిసాన్ లబ్ధిదారులను కిసాన్ క్రెడిట్ కార్డు పథకం పరిధిలోకి తీసుకొని వస్తామని మంత్రి తెలిపారు. ఎక్కువ మంది రైతులకు తక్కువ వడ్డీతో రుణాలు అందించాలన్న లక్ష్యంతో మూడు లక్షల రూపాయల స్వల్పకాలిక రుణాలపై ప్రాసెసింగ్ ఫీజు, తనిఖీ రుసుము, లెడ్జర్, ఫోలియో ఛార్జీలు లాంటి ఛార్జీలను మాఫీ చేశామని మంత్రి వివరించారు. వడ్డీ రాయితీ పథకం ద్వారా ఎక్కువ మంది రైతులకు తక్కువ వడ్డీతో రుణాలు అందుతాయని శ్రీ తోమర్ వివరించారు.

కేసీసీ ఫారమ్‌ను సరళీకృతం చేశామని శ్రీ తోమర్ సభ్యులకు తెలిపారు. దరఖాస్తు అందిన 14 రోజుల లోగా కేసీసీ విడుదల చేయాలని అన్ని బ్యాంకులకు ఆదేశాలు జారీ అయ్యాయని అన్నారు. బ్యాంకులు సంబంధిత వర్గాల సంఘటిత కృషితో కేసీసీ పథకం లక్ష్యాల మేరకు అమలు జరుగుతున్నదని శ్రీ తోమర్ తెలిపారు. 2022 మార్చి 4 నాటికి కేసీసీ పరిధిలో 2.94 కోట్ల మంది రైతులు ఉన్నారని , వీరికి 3.22 లక్షల కోట్ల రూపాయల విలువ చేసే రుణాలు అందాయని శ్రీ తోమర్ వెల్లడించారు.

కేసీసీ పథకం వివరాలను సంయుక్త కార్యదర్శి శ్రీ రితేష్ చౌహాన్ వివరించారు.

పథకాన్ని మరింత సమర్థంగా అమలు చేసేందుకు సభ్యులు పలు సూచనలు అందించి, కొన్ని సమస్యలను మంత్రి దృష్టికి తెచ్చారు. సలహాలు సూచనలు అందించిన సభ్యులకు కృతజ్ఞతలు తెలిపిన మంత్రి సమస్యలను పరిష్కరించి రైతులకు ప్రయోజనం కలిగించే విధంగా పథకాన్ని మరింత పటిష్టంగా అమలు చేస్తామని హామీ ఇచ్చారు. కేసీసీ పథకం ప్రయోజనాలను తమ నియోజకవర్గ రైతులకు వివరించి అవగాహన కల్పించాలని సభ్యులకు మంత్రి సూచించారు.

కిసాన్ క్రెడిట్ కార్డ్:

విత్తనాలు, ఎరువులు, క్రిమి సంహారక మందులు లాంటి వ్యవసాయ అవసరాల కోసం రైతులకు స్వల్పకాలిక రుణాలు అందించేందుకు 1998లో కిసాన్ క్రెడిట్ కార్డు పథకం రూపుదిద్దుకుంది. పంటల పెంపకం, పశుసంవర్ధక మరియు ఇతర అనుబంధ కార్యకలాపాలను చేపడుతున్న రైతుల స్వల్ప,దీర్ఘకాలిక అవసరాల కోసం కేసీసీ రుణాలు అందుబాటులో ఉన్నాయి. ఏడాది కాలానికి స్వల్పకాలిక రుణాలు, అయిదు సంవత్సరాల కాలపరిమితితో దీర్ఘకాలిక రుణాలు అందిస్తున్నారు. రుణ కాలపరిమితిని పొడిగించే అధికారాన్ని బ్యాంకులు కలిగి ఉన్నాయి. కేసీసీ ద్వారా కేంద్ర ప్రభుత్వం స్వల్పకాలిక రుణాలపై వడ్డీ రాయితీ పథకాన్ని అమలు చేస్తోంది. దీని కింద రైతులకు స్వల్పకాలిక రుణంగా మూడు లక్షల రూపాయలను 7% రాయితీ రేటు తో అందిస్తున్నారు. సత్వర చెల్లింపులు ప్రోత్సాహకం కింద అదనంగా 3% రాయితీ అందిస్తున్నారు. దీనితో సకాలంలో రుణాలు చెల్లిస్తున్న రైతులకు వడ్డీ రేటు 4%గా మాత్రమే ఉంటుంది.

ఈ సమావేశంలో కేంద్ర వ్యవసాయ మరియు రైతుల సంక్షేమ శాఖ సహాయ మంత్రి శ్రీ కైలాష్ చౌదరి, లోక్‌సభ సభ్యులు శ్రీ బెల్లాన చంద్రశేఖర్, శ్రీ గుర్జీత్ సింగ్ ఔజ్లా, శ్రీమతి జస్కౌర్ మీనా, శ్రీ మహేంద్ర సింగ్ సోలంకి, శ్రీ ప్రదీప్ కుమార్ చౌదరి, శ్రీమతి. రమాదేవి, శ్రీ రోడ్మల్ నగర్, శ్రీ శ్రీనివాస్ దాదాసాహెబ్ పాటిల్, రాజ్యసభ సభ్యులు శ్రీమతి. గీత అలియాస్ చంద్రప్రభ శ్రీ రామ్ షకల్ పాల్గొన్నారు.

వ్యవసాయం మరియు రైతు సంక్షేమ శాఖ కార్యదర్శి శ్రీ సంజయ్ అగర్వాల్‌తో పాటు వ్యవసాయ మరియు రైతు సంక్షేమ మంత్రిత్వ శాఖ, మత్స్య, పశుసంవర్ధక మరియు పాడి పరిశ్రమ మంత్రిత్వ శాఖ సీనియర్ అధికారులు కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు.

తెలంగాణ నుంచి నాణ్యతా ప్రమాణాల ప్రకారం అదనపు నిల్వలను కొనుగోలు చేసేందుకు కేంద్రం కట్టుబడి ఉంది: రైతులకు భరోసా ఇచ్చిన శ్రీ గోయల్

తెలంగాణ నుంచి నాణ్యతా ప్రమాణాల ప్రకారం అదనపు నిల్వలను కొనుగోలు చేసేందుకు కేంద్రం కట్టుబడి ఉందని కేంద్ర వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం మరియు ప్రజాపంపిణీ, వాణిజ్యం మరియు పరిశ్రమలు, జౌళి శాఖల మంత్రి శ్రీ పీయూష్ గోయల్ తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ సమావేశాల సందర్భంగా శ్రీ గోయల్ మాట్లాడుతూ, బియ్యం సేకరణ విషయంలో తెలంగాణ ప్రభుత్వం తెలంగాణ రైతులను తప్పుదోవ పట్టిస్తోందని అన్నారు.

2014-15లో తెలంగాణ రైతులకు వరికి రూ.3391 కోట్లను కనీస మద్దతు ధర - ఎంఎస్‌పిగా చెల్లించినట్లు మంత్రి వెల్లడించారు. అయితే, 2020-21 ఖరీఫ్ పంట కాలంలో, కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రైతులకు 26,610 కోట్ల రూపాయలను వరి ఎంఎస్‌పిగా చెల్లించింది.

"తెలంగాణలో ఏవైనా అదనపు నిల్వలు ఉంటే, వాటి స్వంత వినియోగం తర్వాత, ముడి బియ్యం రూపంలో మరియు కేంద్రంతో ఎంఓయూ ప్రకారం, ఫుడ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌సిఐ) పేర్కొన్న నాణ్యత ప్రకారం కొనుగోలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉంది. రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వానికి లిఖితపూర్వకంగా కట్టుబడి ఉంది, "అని ఆయన అన్నారు.

ప్రస్తుత రబీ పంటలో సెంట్రల్ పూల్‌కు అందించే ముడి బియ్యం మొత్తాన్ని తెలంగాణ ప్రభుత్వం ఇంకా తన వాటాగా చెల్లించలేదని ఆయన నొక్కి చెప్పారు.

"ఈ అంశంపై తెలంగాణ ముందుకు రావాలని మరియు సెంట్రల్ పూల్‌కు ఎంత ముడి బియ్యం ఇస్తారో తెలియజేయాలని కేంద్రం కోరుతున్నదని మీకు తెలియజేయడానికి చింతిస్తున్నాను. దీనికి సంబంధించి వారు ఎలాంటి వివరాలను అందించలేదు" అని శ్రీ గోయల్ తెలిపారు.

శ్రీ గోయల్ బియ్యం సేకరణ ప్రక్రియ గురించి కూడా వివరించారు. వివిధ రాష్ట్రాల వినియోగ విధానం, డిమాండ్ ఆధారంగానే కేంద్రం బియ్యాన్ని సేకరిస్తున్నదని చెప్పారు. రాష్ట్రాలు బియ్యాన్ని సేకరించిన తర్వాత, రాష్ట్రంలో గృహ అవసరాల వినియోగం కోసం స్టాక్ ఉంచుతాయి మరియు మిగిలిన మొత్తాన్ని కేంద్రం తీసుకుంటుందని అన్నారు.

తెలంగాణ సహా అన్ని రాష్ట్రాలతో కుదుర్చుకున్న ఎంఓయూ కాపీని చూపుతూ, అందులో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిన బియ్యం నిల్వలు, టీపీడీఎస్, ఇతర సంక్షేమ పథకాలకు మించి నిల్వలు ఉంటే, ఆ అదనపు నిల్వలనురాష్ట్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐకి అందజేయాలని స్పష్టం చేశారు. రాష్ట్రం ద్వారా సెంట్రల్ పూల్ కోసం ఎఫ్‌సిఐకి అందజేసే అదనపు బియ్యాన్ని ముడి బియ్యం లేదా ఉప్పుడు బియ్యం రూపంలో ఉంటాయో లేదో పేర్కొనడానికి ఎఫ్‌సిఐకి అవకాశం ఉంటుంది. టిపిడిఎస్ కింద దేశం మొత్తం వినియోగ అవసరాలను తీర్చడానికి, ఓడబ్ల్యూఎస్ మరియు బియ్యం రకం వినియోగ విధానం ఆధారంగా స్పష్టంగా నిర్ణయించబడుతుంది. ఈ సమాచారం అన్ని రాష్ట్రాలకు అందించబడింది మరియు తదనుగుణంగా దేశం మొత్తం డిమాండ్ మేరకు కేంద్రానికి ముడి బియ్యం అందజేస్తామని తెలంగాణ ప్రభుత్వం కేంద్రానికి లేఖ రాసింది.

బియ్యం సేకరణపై చర్చించేందుకు 2022 ఫిబ్రవరి 25న ఆహార మరియు ప్రజాపంపిణీ శాఖ (డిఎఫ్‌పిడి) కార్యదర్శి సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. అన్ని రాష్ట్రాలను నిర్దిష్ట ఫార్మాట్‌ను పూరించాలని కోరింది. కానీ, తెలంగాణ ఎప్పుడూ ఫారం సమర్పించలేదు. 2022 మార్చి 8వ తేదీన జాయింట్ సెక్రటరీ (జెఎస్) డిఎఫ్‌పిడి అధ్యక్షతన జరిగిన మరో సమావేశం గురించి మంత్రి చెబుతూ, అందులో వివరాలను పంచుకోవడానికి తెలంగాణను మళ్ళీ గుర్తు చేయడం జరిగిందని అన్నారు.

రోడ్డు ఆక్రమించి మరీ ప్రహరీగోడ నిర్మాణం.. తొలగించాలని కాలనీ వాసులు ఆందోళన

హైదరాబాద్, మార్చి 25: రోడ్డును ఆక్రమించుకుని ప్రహరీగోడ నిర్మించారని, ఆ గోడ తొలగించాలని హైదరాబాద్‌లోని ఓ కాలనీవాసులు ఆందోళనకు దిగారు. హస్తినాపూర్ డివిజన్ విశ్వేశ్వరయ్య ఇంజనీర్స్ కాలనీ, టీచర్స్ కాలనీ మధ్యలో అపార్ట్‌మెంట్ కోసం ప్రహరీ గోడ నిర్మాణం చేపట్టారు. దీని వల్ల రహదారికి ఇబ్బందిగా మారిందని, గతంలో అనేక మార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఎవరూ పట్టించుకోలేదని అందుకే ఆందోళన చేయాల్సి వస్తోందని విశ్వేశ్వరయ్య కాలనీ అధ్యక్షుడు సంజీవరెడ్డి, టీచర్స్ కాలనీ అధ్యక్షుడు భూపాల్ రెడ్డి తెలిపారు.

నిర్మాణం చేపడుతున్న బిల్డర్ వెంటనే ప్రహరీ గోడను తొలగించి, రెండు కాలనీల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. ఒక అడుగు ఆక్రమించుకుని ప్రహరీ గోడ నిర్మించుకున్నారని, ఈ విషయంపై మూడు రోజుల క్రితం టౌన్ ప్లానింగ్ అధికారులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ ఆందోళనలో కాలనీ ప్రధాన కార్యదర్శి ఐలేష్, విజయ భాస్కర్ రెడ్డి , ప్రకాష్ రెడ్డి, శేఖర్ రెడ్డి , రమేష్, నర్సిరెడ్డి ,యాదయ్య, యాదగిరి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు చేయకుంటే కేంద్రంపై తిరుగుబాటే: ఇంద్రకరణ్ రెడ్డి

నిర్మల్, మార్చి 25:: మన రాష్ట్ర రైతాంగం పండించిన వరి ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వం వివక్ష చూపుతుందని అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ధ్వజమెత్తారు. వరి ధాన్యం కొనుగోళ్లపై కేంద్ర వైఖరిరికి నిరసనగా చేపట్టబోయే ఆందోళనలు, భవిష్యత్ కార్యాచరణపై నియోజకవర్గస్థాయి టీఆర్ఎస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తల సన్నాహక సమావేశానికి మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వ వైఖరిని ఖండిస్తూ గ్రామపంచాయతీ, మండల ప్రజాపరిషత్, జిల్లా, మండల స్థాయి రైతుబంధు సమన్వయ సమితి, మార్కెట్ కమిటీ, పీఏసీఎస్, డిసిసిబీ, డీసీఎంస్, మున్సిపాలిటీల్లో తీర్మానాలు చేయాలని చెప్పారు. అందరిని సమన్వయపరుస్తూ పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపట్టాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన వరి ధాన్యాన్ని కేంద్ర ప్రభుత్వం కొనుగోలు చేయాల్సిందేనని డిమాండ్ చేశారు.యాసంగిలో రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయకపోతే కేంద్రంపై తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. దేశానికి అన్నం పెట్టే రైతన్నను నిర్లక్ష్యం చేస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.వన్ నేషన్-వన్ ప్రొక్యూర్మెంట్ ఫాలసీని వెంటనే ప్రకటించి, అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం దేశం మొత్తం మీద అన్ని రకాల ధాన్యాలకు వర్తించే విధంగా ఏకరీతి జాతీయ ధాన్య సేకరణ విధానాన్ని రూపొందించాలన్నారు. వరి ధాన్యాన్ని వందశాతం పూర్తిగా ఎఫ్సీఐ ద్వారా కొనుగోలు చేయాలన్నారు. రైతు వ్యతిరేక విధానాలను కేంద్ర ప్రభుత్వం విడనాడలని, లేకపోతే రైతన్నలతో కలిసి నిరస సెగలు ఢిల్లీని తాకేలా పోరాటం చేస్తామని హెచ్చరించారు.

నిబంధనలు పాటించకపోతే వాహనాల సీజ్..

కరీంనగర్ , మార్చి 25: (నేటినిజం ప్రతినిధి): రవాణా శాఖ నిబంధనలు పాటించని వాహనాలను సీజ్ చేస్తామని పెద్దపల్లి ఏసీపీ సారంగపాణి పేర్కొన్నారు. శుక్రవారం ధర్మారం మండల కేంద్రంలో విస్తృతంగా వాహనాల తనిఖీ నిర్వహించారు. నంబరు ప్లేటు లేని వాహనాలను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు.

నిబంధనలకు విరుద్ధంగా కార్లకు వేసిన బ్లాక్ స్టిక్కర్లను తొలగించారు. రహదారిపై ఆక్రమణలను తొలగించారు. అనంతరం మాట్లాడుతూ రామగుండం సీపీ చంద్రశేఖర్‌రెడ్డి ఆదేశాల మేరకు సబ్ డివిజన్ పరిధిలో వాహనాల తనిఖీలు నిర్వహించామన్నారు. వాహనదారులు తప్పనిసరిగా ధృవీకరణపత్రాలు కలిగి ఉండాలని, లేకపోతే కేసులు నమోదు చేయడంతోపాటు జరిమానాలు విధిస్తామన్నారు. తనిఖీలలో పెద్దపల్లి సీఐ ప్రదీప్‌కుమార్, ట్రాఫిక్ సీఐ అనిల్, ఎస్ఐలు శ్రీనివాస్, అశ్వినితోపాటు సిబ్బంది పాల్గొన్నారు.

శిక్షణ మాది.. కొలువు మీది.!

హైదరాబాద్, మార్చి 25: పట్టుబట్టి చదివి తే.. విజయం తప్పకుండా వరిస్తుందని కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ అన్నారు. పో టీ పరీక్షల్లో నిరుద్యోగులు తమ లక్ష్యసాధన దిశగా అడుగులు వేయాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ వేదికగా సీఎం కేసీఆర్ 80 వేల ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లను జారీ చేస్తామని ప్రకటించిన విషయం తెలి సిందే. ఈ సందర్భంగా పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పిలుపు మేరకు పోటీ పరీక్షలకు పిప్రేరవుతున్న యువత కోసం ఉచిత శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేసి అనుభవజ్ఞులైన వారిచే మెరుగైన శిక్షణ ఇప్పించేందుకు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం ఎమ్మెల్యే కేపీ వివేకాంద్ ముందుకు వచ్చారు. ఆయన తండ్రి కేఎం పాండు ఫౌండేషన్ ద్వారా చింతల్‌లోని మాణిక్యనగర్ కమిటీ హాల్‌లో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాన్ని గురువారం ప్రారంభించారు.

అనంతరం, స్టడీ మెటీరియల్‌ను ఆవిష్కరించి యువతకు అందజేశారు. ఎమ్మెల్యే వివేకానంద్ మాట్లాడుతూ ఎస్సై, కానిస్టేబు ల్, గ్రూప్-2, గ్రూప్-3, టెట్, డీఎస్సీతో పాటు ఇత ర పోటీ పరీక్షల కోసం ఉచితంగా శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్కరు జీవితంలో ఓ ఆశయాన్ని ఎంచుకొని దాన్ని సాధించే వరకు పట్టు వదలకుండా శ్రమిస్తే విజయం తప్పనిసరిగా వరిస్తుందని అన్నా రు. గతంలో కేఎం పాండు ఫౌండేషన్ ద్వారా ఏర్పా టు చేసిన ఉచిత శిక్షణ తరగతులతో అనేకమందికి ప్రభుత్వ ఉద్యోగాలు వచ్చాయని, తద్వారా వారి జీవితాల్లో ఎన్నో మార్పులు జరిగాయని తెలిపారు. ఇదే స్ఫూర్తితో ఏర్పాటు చేసిన శిక్షణ కేంద్రాన్ని నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకొని ఉద్యోగాలు పొం దారని సూచించారు. ఈ కార్యక్రమంలో కేఎం పాం డు ఫౌండేషన్ ఉపాధ్యక్షులు కేఎం గౌరీశ్, బొడ్డు వెంకటేశ్వర్‌రావు, జయరాం, సెంటర్ డైరెక్టర్ జగదీశ్వర్‌రెడ్డి, శివ పార్వతి, నిరుద్యోగులు పాల్గొన్నారు.

వచ్చే నెలలో 89 కాలనీలకు నీటి సరఫరా

హైదరాబాద్, మార్చి 25: ఓఆర్ఆర్ ఫేజ్-2 పనుల్లో వేగం పెంచాలని జలమండలి ఎండీ దానకిశోర్ సూచించారు. వచ్చే నెలలో మొదటి ప్రాధాన్యతగా నిర్ణయించిన ప్రాంతాలకు నీటిని సరఫరా చేసే లక్ష్యంతో పనులు జరగాలని అధికారులను, నిర్మాణ సంస్థ ప్రతినిధులను ఆయన ఆదేశించారు. గురువారం కీసర, ఘట్ కేసర్ మండలాల్లోని కొకకోలా కాలనీ, రామకృష్ణాపురం, అయ్యప్ప కాలనీ, అన్నోజిగూడ , దరిగూడ, తదితర ప్రాంతాల్లో ఓఆర్ఆర్ ఫేజ్ ? 2 పనుల్లో భాగమైన ప్యాకేజ్ ? 1లో చేపట్టిన రిజర్వాయర్ల నిర్మాణాన్ని ఆయన పరిశీలించారు. దరిగూడలో పైపులైన్ విస్తరణ పనుల పురోగతిని తెలుసుకున్నారు. ప్యాకేజ్ -1లో మొదటి ప్రాధాన్యతగా నిర్ణయించిన 89 కాలనీలకు ఏప్రిల్ రెండో వారంలో నీటిని సరఫరా చేయాలని, ఈ దిశగా 171 కిలోమీటర్ల పైపులైన్ పనులు వేగవంతంగా చేయాలని ఎండీ దానకిశోర్ అధికారులను ఆదేశించారు. అలాగే, రిజర్వాయర్ల నిర్మాణంలో ప్రతి దశను పూర్తి చేయడానికి నిర్దేశిత తేదీలను లక్ష్యంగా పెట్టుకోవాలని, ఆ తేదీ నాటికి ఆ దశను పూర్తి చేయాలని సూచించారు. ఈ మొత్తం ప్ర ణాళికను సిద్ధం చేసి వెంటనే సమర్పించాలని సూచించారు. నిర్మాణ దశలో ఉన్న రిజర్వాయర్ల వద్ద తగిన రక్షణ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఓఆర్ఆర్ ఫేజ్ ? 2 వివరాలు

ఔటర్ రింగ్ రోడ్డు పరిధిలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లు, గ్రామ పంచాయతీలు, కాలనీలు, గేటెడ్ కమ్యూనిటీలకు మంచినీటిని అందించేందుకు రూ.1,200 కోట్లతో ఓఆర్ఆర్ ఫేజ్ ? 2 పనులను జలమండలి చేపట్టింది. ప్యాకేజ్ -1లో రూ.613 కోట్లు, ప్యాకేజ్ -2 కింద రూ.587 కోట్లతో జలమండలి ఈ పనులను చేపట్టింది.

ఓఆర్ఆర్ ఫేజ్ - 2లోని ప్యాకేజ్ - 1 వివరాలు

ప్యాకేజ్ -1లో మొత్తం 65.5 ఎంఎల్ సామర్థ్యం కలిగిన 34 రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతున్నది. 1571 కిలోమీటర్ల కొత్త పైపులైన్ ఏర్పాటు చేస్తున్నారు. ఈ పనులు పూర్తయితే కొత్తగా 87,293 నివాసాలకు నల్లా కనెక్షన్ అందుతుంది. ఘట్‌కేసర్, కీసర, సరూర్‌నగర్, మహేశ్వరం, శంషాబాద్, హయత్‌నగర్, ఇబ్రహీంపట్నం మండలాల్లో ప్యాకేజ్-1 పనులు జరుగుతున్నాయి. ఇందులో మొదటి ప్రాధాన్యతగా 89 కాలనీలకు ఏప్రిల్ రెండో వారంలో నీటిని సరఫరా చేయాలని జలమండలి నిర్ణయించింది. కార్యక్రమంలో జలమండలి టెక్నికల్ డైరెక్టర్ రవికుమార్, సీజీఎం అమరేందర్ రెడ్డి, జీఎంలు, నిర్మాణ సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

రాజ్యసభలో ఏడ్చిన రూపా గంగూలీ..

న్యూఢిల్లీ, మార్చి 25: బెంగాల్‌ను ఆదు

గిరిజన రైతుల పంట భూములకు నీటి సౌకర్యం కల్పించాలి: కలెక్టర్

భూపాలపల్లి, మార్చి 25: వర్షాకాలం ప్రారంభమయ్యేలోగా గిరివికాసం పథకం ద్వారా గిరిజన రైతుల పంట భూములకు బోర్ల ద్వారా నీటి సౌకర్యం కల్పించాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ గ్రామీణ అభివృద్ధి, భూగర్భ జలవనరులశాఖ అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో గిరి వికాసం పథకం అమలుపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సాగునీరు సౌకర్యం లేక మోడుబారిన గిరిజన రైతుల పంట భూములకు బోర్ల ద్వారా సాగునీరు అందించేందుకు ఉద్దేశించిన గిరివికాస్ పథకం అమలకు జిల్లాలో 8 కోట్ల 18 లక్షల రూపాయల నిధులను మంజూరు చేసిందని అన్నారు. జిల్లాలో అదనంగా పలిమెల, మహాదేవపూర్, కాటారం, మహాముత్తారం, భూపాలపల్లి, గన్పూర్, రేగొండ, చిట్యాల మండలాల్లోని 31 గ్రామాలలో 640 గిరిజన రైతులకు చెందిన 1233 ఎకరాలకు 218 బోర్లు వేసి మోటార్లను బిగించి విద్యుత్ కనెక్షన్ ఇప్పించేందుకు కార్యాచరణ సిద్ధం చేయడం జరిగిందని అన్నారు.

ఇప్పటికే గుర్తించిన 31 గిరిజన ఆవాసాల పంటభూములకు విద్యుత్ సరఫరా కొరకు 3 పేజ్ కనెక్షన్ ఇవ్వడం జరిగిందని వెంటనే భూగర్భ జలాలను గుర్తించి బోరు వేయడానికి సరైన పాయింట్ లను ఏర్పాటు చేసేందుకు అధునాతనమైన జియోఫిజికల్ పరికరాలను కొనుగోలు చేసి జియాలజిస్ట్ ల ద్వారా నెలరోజుల్లోగా బోర్ వేసేందుకు పాయింట్లను గుర్తించి వర్షాకాలం ప్రారంభంలోగా బోర్లు వేసి, మోటార్లు బిగించి, విద్యుత్ కనెక్షన్ ఇప్పించి గిరిజన రైతులకు అందజేయాలని జిల్లా గ్రామీణ అభివృద్ధి, భూగర్భ జలవనరుల శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా బోర్లు అవసరమన్న గిరిజన రైతులు ఎవరైనా దరఖాస్తు చేసుకుంటే దరఖాస్తులు స్వీకరించి నీటి లభ్యతపై ఆయా రైతుల పంట పంట భూములను పరీక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ పురుషోత్తం, ఎడి గ్రౌండ్ వాటర్ శ్రీనివాసరావు, డిఆర్డిఏ ఏపిడిలు అంజయ్య, మంజులాదేవి , జియాలజిస్ట్ కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

పెగాసెస్ వ్యవహారంపై ఏపీ అసెంబ్లీ హౌస్ కమిటీ

అమరావతి, మార్చి 25:ఏపీలో సంచలనం రేపిన టీడీపీ పెగాసెస్ వ్యవహారంపై అసెంబ్లీ స్పీకర్ తమ్మినేని సీతారం హౌస్ కమిటీ వేశారు. ఈ కమిటీ చైర్మన్‌గా ఎమ్మెల్యే భూమన కరుణాకర్‌రెడ్డిని నియమించారు. అదే విధంగా కమిటీ సభ్యులుగా భాగ్యలక్ష్మి, అబ్బయ్య చౌదరి, కొలుసు పార్థసారథి, అమర్నాథ్, మేరుగు నాగార్జున, మద్దాల గిరిధర్‌ను నియమించారు.

కాగా రాష్ట్రంలో పెగసస్ స్పైవేర్ బాగోతం గత కొద్దిరోజులుగా రాష్ట్రంలో తీవ్ర కలకలం రేపుతోంది. టీడీపీ హయాంలో పెగసస్ స్పైవేర్‌ను కొనుగోలు చేశారని పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ ఆ రాష్ట్ర అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలతో ఏపీ రాజకీయాల్లో దుమారం రేపింది. ఈ నేపథ్యంలో గత టీడీపీ ప్రభుత్వం పెగాసస్‌ను కొనుగోలు చేసిందా ? చేస్తే ఎప్పుడు చేసింది. దీంతో ఎలాంటి చర్యలకు చంద్రబాబు ప్రభుత్వం పాల్పడిందని అనేది ఏపీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన హౌస్ కమిటీ తేల్చనుంది.

సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేసిన ఎంపీపీ, ఎంపీపీ జెడ్పీటీసీ

రాజన్న సిరిసిల్ల,మార్చి 25:(నేటినిజం ప్రతినిధి):వేములవాడ అర్బన్ మండలంలోని మారుపాక గ్రామంలో శుక్రవారం ఎన్ఆర్ఆస్ఈఎస్ నిధుల నుండి ఎమ్మెల్సీ , ఎంపీపీలు ఇచ్చిన 10 లక్షలు , మండల పరిషత్ నిధుల నుండి 2 లక్షలు మొత్తం 12 లక్షలతో ఎస్సీ కాలనీ , అలుగుల్లా సీసీ రోడ్డు నుండి ముత్యాల పోచమ్మ గుడి , అక్కడి నుండి నల్ల పోచమ్మ గుడి వరకూ సీసీ రోడ్డు కొరకు భూమి పూజ చేసి పనులను గ్రామ సర్పంచ్ చెన్నమనేని స్వయంప్రభ ఆధ్వర్యంలో ఎంపీపి బూర వజ్రమ్మ బాబు జెడ్పీటీసీ మ్యాకల రవి ప్రారంభించారు . ఈ కార్యక్రమంలో, ఏఎంసి , టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఊరడి ప్రవీణ్ , ఉప సర్పంచ్ శ్రీనివాస్ , గ్రామ శాఖ అధ్యక్షుడు సత్తయ్య , వార్డు సభ్యుడు పరశురామ్ సత్తయ్య , దేవయ్యలు పాల్గొన్నారు .

ఆహ్వానం

జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక

ప్రముఖ రచయిత దేవులపల్లి కృష్ణమూర్తి గారికి 82 సంవత్సరాలు నిండిన సందర్భంగా



'బతుకు పుస్తకం'

అభినందన సంచిక ఆవిష్కరణ

తేది : 28 మార్చి 2022, సోమవారం, సా॥ 6.30 గం॥ల నుండి

జూమ్ వేదికపై (ఆన్‌లైన్‌లో)

స్వాగతం : డా. అమ్మంగి వేణుగోపాల్
కాళోజీ నారాయణరావు పురస్కార గ్రహీత

అధ్యక్షులు : ఆచార్య జి.చెన్నకేశవరెడ్డి
అధ్యక్షులు, జయమిత్ర సాహిత్య సాంస్కృతిక వేదిక

ఆవిష్కర్త : డా. ఏనుగు నరసింహారెడ్డి
ప్రముఖ కవి, అదనపు కలెక్టర్, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లా

ముఖ్యఅతిథి : ప్రొ. పిల్లలమర్రి రాములు
హైదరాబాదు కేంద్ర విశ్వవిద్యాలయం

గౌరవ అతిథులు

డా. సుంకిరెడ్డి నారాయణ రెడ్డి
శ్రీ కె.పి.అశోక్ కుమార్
శ్రీ ఆడెపు లక్ష్మీపతి
డా. వెల్దండి శ్రీధర్
డా. బెల్లంకొండ సంపత్‌కుమార్
శ్రీ నర్సిం
శ్రీ అందోజు పరమాత్మ
శ్రీ సంగిశెట్టి శ్రీనివాస్
డా. తిరునగరి దేవకి దేవి
శ్రీ జి.నర్సన్
శ్రీ కాసుల ప్రతాపరెడ్డి
డా. రాహుల్ సోముల
డా. కె.నాగేశ్వరాచారి
డా. సిహెచ్.ఆంజనేయులు

రచయిత శ్రీ దేవులపల్లి కృష్ణమూర్తి స్పందన

నిర్వహణ : డా. రాయారావు సూర్యప్రకాశరావు, డా. వి.జయప్రకాశ్

తేది : 28-03-2022, సా॥ 6.30 గం॥లకు

జూమ్ మీటింగ్ ID : 2818589873, Passcode : 223344

ధాన్యాన్ని పంజాబ్ తరహాలోనే కేంద్రం కొనుగోలు చేయాలి: ఎర్రబెల్లి

పాలకుర్తి, మార్చి 25:: తెలంగాణ యాసంగి ధాన్యం మొత్తాన్ని పంజాబ్ తరహాలోనే కేంద్రమే కొనుగోలు చేయాలని పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు డిమాండ్ చేశారు. పాలకుర్తి అసెంబ్లీ నియోజకవర్గ పార్టీ ఇంఛార్జి ల సన్నాహక సమావేశం భారీ బహిరంగ సభ స్థాయిలో పాలకుర్తి లో ఘనంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్, బీజేపీ నాయకులు ఉల్టా పల్టా గా మాట్లాడుతున్నారు. ఇన్నాళు మీరేం చేశారు? అని నిలదీయాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తెలంగాణ కు ముందు తర్వాత పరిస్థితి ఎలా ఉంది? ఈ మార్పులు ఏంటి? అని విశ్లేషించుకోవాలి. 40 ఏండ్ల రాజకీయంలో నేను కెసిఆర్ లాంటి సీఎం ని చూడలేదని అన్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో ఏ గ్రామం, తండా కు పోయినా నీళ్ళ బాధలే. కానీ ప్రస్తుతం ఇంటింటికీ నల్లా లతో శుద్ధి చేసిన మంచినీళ్ళు వస్తున్నాయి. మరి వాళ్ళు ఏమి చేశారు? అని సూటిగా బీజేపీ, కాంగ్రెస్ లను ప్రశ్నించారు.

తెలంగాణ ఇప్పుడు దేశానికే ఆదర్శంగా నిలిచింది. నేను నా శాఖ ను సమర్థవంతంగా నిర్వహిస్తున్నానని అన్నారు. 57 ఏండ్ల కే ఇస్తున్న పెన్షన్లు ఒక్క పాలకుర్తి నియోజకవర్గం లోనే 16 వేల మందికి కొత్తగా రానున్నాయని చెప్పారు. త్వరలోనే ఉద్యోగాల కోసం తొర్రూరు, పాలకుర్తి లలో కోచింగ్ సెంటర్లు 90రోజులపాటు పెడతానని ప్రకటించారు. ఉచితంగా భోజన, వసతి, మెటీరియల్ ఇస్తాను. కనీసం వెయ్యి మందిని ఉద్యోగాల్లో చూడాలని అన్నారు. కేంద్రం వరి సాగు చేయవద్దన్నది. కానీ కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు వేసుకోవాలని చెప్పారు. ఇవ్వాళ వరి సాగు చాలా వరకు తగ్గింది. ఇప్పుడు కేంద్రం ధాన్యం కొనను అంది. రా రైస్ కొనీటామని చెప్పింది. మళ్ళీ కొనబోమని అంది. ఇదంతా ఎందుకు పంజాబ్ తరహా లో వడ్లు కొనాలని ఆయన డిమాండ్ చేశారు. బీజేపీ వైఖరి దారుణంగా ఉందని. తెలంగాణ పట్ల బీజేపీ ఘోరంగా వ్యవహరిస్తున్నదని మంత్రి ఎర్రబెల్లి విమర్శించారు.

హైదరాబాద్‌లోని బేగంపేట విమానాశ్రయంలో ప్రారంభమైన వింగ్స్ ఇండియా 2022

న్యూఢిల్లీ, మార్చి 25:పౌర విమానయాన రంగంలో అతి పెద్ద ప్రదర్శన వింగ్స్ ఇండియా 2022 ఈ రోజు హైదరాబాద్ బేగంపేట్ విమానాశ్రయంలో ప్రారంభమైంది. కేంద్ర పౌర విమానయాన మంత్రిత్వ శాఖ, భారత చాంబర్స్ అండ్ కామర్స్, ఇండస్ట్రీ సమాళ్య - ఫిక్కి సంయుక్తంగా ఈ షో ను నిర్వహిస్తున్నాయి. 'ఇండియాఏ75, విమానయాన రంగంలో కొత్త అవధులు' అనే ఇతివృత్తం తో ప్రారంభమైన ఈ ప్రదర్శన ఈ నెల 27 వరకు జరుగుతుంది. మొదటి వ్యాపార సంబంధమైన కార్యక్రమాలు, చివరి రెండు రోజులు ప్రజల సందర్శనార్థం ఈ షో ఉంటుంది. ఈ ప్రదర్శనలో వివిధ కార్యక్రమాలను కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా శుక్రవారం నాడు లాంఛనంగా ప్రారంభిస్తారు.

ఈవెంట్ లో ఎగ్జిబిషన్, కాన్ఫరెన్స్, చాలెట్లు, సీఈఓల ఫోరమ్, స్టాటిక్ డిస్ప్లే, మీడియా సమావేశాలు మరియు అవార్డులు వంటి వివిధ అంశాలు ఉంటాయి. వీటిలో విధానపరమైన అంశాలు, మరియు వ్యాపార అంశాలపై దృష్టి సారించే పౌర విమానయాన రంగానికి సంబంధించిన సదస్సు ఏకకాలంలో నిర్వహిస్తున్నారు. ఎగ్జిబిషన్‌లో పాల్గొనే ప్రదర్శనకారులలో ఎయిర్‌క్రాఫ్ట్, హెలికాప్టర్ తయారీదారులు, ఎయిర్‌క్రాఫ్ట్ ఇంటీరియర్స్, ఎయిర్‌క్రాఫ్ట్ మెషినరీ, ఎక్విప్‌మెంట్ కంపెనీలు, ఎయిర్‌పోర్ట్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కంపెనీలు, డ్రోన్స్, స్కిల్ డెవలప్‌మెంట్, స్పేస్ ఇండస్ట్రీ, ఎయిర్‌లైన్స్, ఎయిర్‌లైన్ సర్వీసెస్ ఉ కార్గో ఉన్నాయి. 11 అతిథ్యం ఇచ్చే చాలెట్‌ల(చిన్న ఆహ్వాన గుడారం)తో పాటు 125 కంటే ఎక్కువ అంతర్జాతీయ ఉ దేశీయ ఎగ్జిబిటర్లు ఈవెంట్‌లో పాల్గొంటున్నారు. 15 పైగా దేశాలు మరియు రాష్ట్రాలు, యుటిల నుండి ప్రతినిధులు కూడా ఉన్నారు. గ్లోబల్ ఏవియేషన్ సమ్మిట్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న విమానయానయాన శాఖ మంత్రులు మరియు పరిశ్రమదిగ్గజాలను ఒకచోట కలుపుతుంది. హెలికాప్టర్ ఇండస్ట్రీ, బిజినెస్ ఏవియేషన్, మరియు కృషి ఉడాన్ మొదలైన ఇతివృత్తాలపై ప్రారంభ రోజున అనేక రౌండ్ టేబుల్ సమావేశాలు జరిగాయి.

'ది టెక్నాలజీ: ఏవియేషన్ ఫైనాన్సింగ్ అండ్ లీజింగ్', 'ఎయిర్ కార్గో, రెసిలెంట్ ఇన్ పారాడిగ్మ్ షిఫ్ట్: ఎ పర్స్పెక్ట్ ఇలస్ట్రేషన్' మరియు 'మేకింగ్ ఇండియా గ్లోబల్ డ్రోన్ హబ్ బై 2030: ఇష్యూస్ ఉ వే ఫార్వర్డ్' అనే అంశాలపై ప్యానెల్ చర్చలు జరిగాయి. ఈవెంట్ లోని వివిధ ఆకర్షణలలో భాగంగా భారత వైమానిక దళానికి చెందిన సారంగ్ బృందం హెలికాప్టర్ ఏరోబాటిక్ ప్రదర్శనలు ఉన్నాయి. ఆకాశంపై అందాలు విరబూసేలా అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్లు ఎంకే-ఎ విన్యాసాలు వీక్షకులకు పుష్కలంగా ఉత్కంఠతను కలిగించనున్నాయి.

ప్రపంచవ్యాప్తంగా అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న విమానయాన మార్కెట్లలో భారతదేశ పౌర విమానయానం ఒకటి. భారతదేశాన్ని 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చడానికి ప్రధాన వృద్ధి ఇంజిన్‌గా ఉంటుంది ఈ నేపథ్యంలో వింగ్స్ ఇండియా 2022 నిర్వహిస్తున్నారు. దేశీయ విమాన ప్రయాణీకుల రద్దీ పరంగా, భారతదేశం 3వ అతిపెద్ద విమానయాన మార్కెట్‌గా ఉంది, ఇది 2020 ఆర్థిక సంవత్సరంలో 274.05 మిలియన్లుగా ఉంది. భారతదేశంలోని 75 సంవత్సరాల పౌర విమానయాన చరిత్రలో 75 విమానాశ్రయాలు ప్రారంభించబడ్డాయి, అయితే ఉడాన్ ఆధ్వర్యంలో 3 సంవత్సరాల వ్యవధిలో, ఇప్పటివరకు సర్వీసులు అందని 76/ అర్హత పొందని 20 విమానాశ్రయాలకు అనుసంధానత కలిగించే చర్యలు ప్రారంభమయ్యాయి. 31 హెలిపోర్ట్‌లు మరియు 10 వాటర్ ఏరోడ్రోమ్‌లకు షెడ్యూల్డ్ కనెక్టివిటీని అందించడానికి పని ప్రారంభమైంది. షెడ్యూల్ చేసిన భారతీయ క్యారియర్‌లు ఏడాది పొడవునా 713 విమానాల సముదాయాన్ని కలిగి ఉన్నాయి; ప్రైవేట్ షెడ్యూల్డ్ ఎయిర్‌లైన్స్ రాబోయే 5 సంవత్సరాలలో 900కి పైగా విమానాలను జోడించాలని యోచిస్తోంది. పచ్చటి గగనతలం పట్ల నిబద్ధతతో, విమానయాన ఉద్గారాల ఛాయలను తగ్గించేందుకు సమగ్ర నియంత్రణ విధానాలు మరియు వ్యూహాలు అవలంబిస్తున్నారు. ప్రయాణీకుల ఫిర్యాదులను పరిష్కరించడానికి మరియు వ్యవస్థ అంతటా కార్యాచరణ సామర్థ్యాలను మెరుగుపరచడానికి వివిధ క్రమబద్ధమైన విధానాలు చేస్తున్నారు.

భారత ఏవియేషన్ మార్కెట్ చాలా పెద్దది మరియు పుష్కలంగా అవకాశాలను కలిగి ఉంది. వింగ్స్ ఇండియా 2022 కొనుగోలుదారులు, అమ్మకందారులు, పెట్టుబడిదారులు, ఇతర వాటాదారులను కలుపుతూ ఉమ్మడి ప్రయోజనం కలిపించే వేదికను సమకూరుస్తుంది.

ఎయిరో స్పేస్ తయారీ హబ్‌గా హైదరాబాద్: మంత్రి వేముల

హైదరాబాద్, మార్చి 25:ఎయిరో స్పేస్ (జీవతీనీబజూజీఇవ) తయారీ హబ్‌గా హైదరాబాద్ (ఊఎటవతీజీఎజీట) ఎదుగుతున్నదని మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి అన్నారు. ఏవియేషన్ షోకు ఆతిథ్యమివ్వడం హైదరాబాద్‌కు గర్వకారణమన్నారు. ఏవియేషన్, ఏరోస్పేస్ సెక్టార్లు రాష్ట్రానికి ప్రాధాన్య రంగాలని ఆయన చెప్పారు. హైదరాబాద్ బేగంపేటలో జరుగుతున్న ఏవియేషన్ షోలో భాగంగా వింగ్ ఇండియా ఏవియేషన్ సదస్సును కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వేముల ప్రశాంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫ్లయింగ్ ఫర్ ఆల్ విధానానికి అనుగుణంగా పనిచేస్తున్నామని తెలిపారు.

పాత విమానాశ్రయాల పునరుద్ధరణకు రాష్ట్ర ప్రభుత్వం కృషిచేస్తున్నదని చెప్పారు. గ్రీన్‌ఫీల్డ్, బ్రౌన్‌ఫీల్డ్ ఎయిర్‌పోర్టులను అభివృద్ధికి చేస్తున్నామన్నారు. వాటర్ ఎయిరోడ్రోమ్ ఏర్పాటుకు ప్రతిపాదనలు పంపామని వెల్లడించారు. అన్ని జిల్లాల్లో హెలీప్యాడ్ల ఏర్పాటు దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని తెలిపారు. డ్రోన్ పాలసీతో రాష్ట్ర ప్రభుత్వం తన విజన్‌ను చాటిచెప్పిందన్నారు.

పెరిగిన ఇరానీ చాయ్ ధర..ఎంతో తెలుసా?

హైదరాబాద్, మార్చి 25:హైదరాబాద్ సిటీలో ఇరానీ చాయ్ అంటే మస్త్ ఫేమస్.. రోజూ ఒక్క సారి అయినా సిప్ చేయాలని అనుకోని వారుండరు. అయితే చాయ్ ప్రియులకు ఇది కాస్త బాధకరమైన విషయమే. ఎందుకంటే హైదరాబాద్‌లో ఇరానీ చాయ్ రేట్లు పెంచేశారు హోటల్? నిర్వాహకులు. ఒక కప్పు చాయ్ మీద రూ. 5 పెంచినట్లు పలు కేఫ్స్, హోటళ్ల నిర్వాహకులు తెలిపారు. ప్రస్తుతం పెరిగిన ధరలతో రూ. 15 ఉన్న ఇరానీ చాయ్ ధర రూ. 20కు చేరింది.. పాలు, టీ పౌడర్, చక్కెర రేట్లు పెరిగిన కారణంగానే ఇరానీ చాయ్ ధరలు పెంచినట్లు స్పష్టం చేశారు. వీటితో పాటు కమర్షియల్ కూకింగ్ గ్యాస్ ధరలు కూడా పెరగడం మరింత ఆందోళన కలిగిస్తుందన్నారు. డెయిరీ కంపెనీలు లీటర్ పాలపై రూ.2 చొప్పున పెంచిన సంగతి తెలిసిందే. ఈ పరిస్థితుల మధ్య ఇరానీ చాయ్ ధర పెంచక తప్పలేదని కేఫ్స్ నిర్వాహకులు వెల్లడించారు.

అయితే.. పెరిగిన ధరలు చాయ్ బిజినెస్‌పై ప్రభావం చూపుతాయని కొంతమంది టీ స్టాల్ నిర్వాహకులు అంటున్నారు. చాయ్ ధరలను పెంచడంపై వినియోగదారులు కూడా అసంతృప్తి వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. కాగా, లాక్‌డౌన్ కంటే ముందు ఒక కప్పు ఇరానీ చాయ్ ధర రూ. 10గా ఉండేది. 2020లో లాక్‌డౌన్‌లో ఆర్థికంగా నష్టపోవడంతో.. చాయ్ ధరను రూ. 15కు పెంచారు. ఇప్పుడు పాలు, చక్కెర, ఎల్‌పీజీ గ్యాస్ సిలిండర్ ధరలు పెరిగాయన్న కారణంగా మరోసారి చాయ్ ధరలను పెంచారు.

విద్యుత్తు బిల్లులు మరియు గ్యాస్ సిలిండర్ ధరలను పెంచినందుకు కాంగ్రెస్ పార్టీ నిరసన

రాజన్న సిరిసిల్ల,మార్చి 25:(నేటినిజం ప్రతినిధి):రాజన్న సిరిసిల్ల జిల్లా కోనరావు పేట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు షేక్ ఫిరోజ్ పాషా ఆధ్వర్యంలో శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా పాషా మాటాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మరియు కేంద్ర ప్రభుత్వం తోడుదొంగలు లాగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. విద్యుత్ ఛార్జీలు సామాన్యులపై భారం పడుతుందని అన్నారు. ఒక సామాన్య మధ్యతరగతి కుటుంబీకులు గ్యాస్ సిలిండర్ పై దాదాపుగా వెయ్యి రూపాయలు ఉండడంతో కూలి పని చేసుకొని జీవించే వారిపై అధికంగా ధరలు పెంచడంతో ప్రజలు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని అన్నారు. గత పదిహేను ఇరవై సంవత్సరాల క్రితం ఎలాగైతే కట్టెల పొయ్యి పై వంట చేసుకున్నారో ఇప్పుడు అదే దుస్థితి వచ్చేలాగా ఉందని అన్నారు. వెంటనే పెంచిన ధరలను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగ్గించేలా చర్యలు జరపాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేశామన్నారు ఇట్టి కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గడిపెల్లి ఎల్లయ్య యాదవ్ కూస బాలరెడ్డి మండల కిసాన్ సెల్ అధ్యక్షులు ముదామ్ సత్యం మండాల లింబయ్య మంగిలిపెల్లి శేంకర్ పోచయ్య మల్లేశం రాస రవీందర్ రెడ్డి యశోద వేణు వంగపెల్లి శోభన్ అనిల్ రెడ్డి కాషిరం ధర్మయ్య నిత్యానందము తదితరులు పాల్గొన్నారు

దళితుల అక్రమ అరెస్టులు సమంజసం కాదు

-మాలమహానాడు జిల్లా ప్రధాన కార్యదర్శి బండి చంద్రమౌళి

రాజన్న సిరిసిల్ల,మార్చి 25:(నేటినిజం ప్రతినిధి):శుక్రవారం హైదరాబాద్ లో జరగబోయే రాజ్యాంగ పరిరక్షణ దీక్షకు బయలుదేరిన రాజన్న సిరిసిల్ల జిల్లా మాల మహానాడు ప్రధాన కార్యదర్శి బండి చంద్రమౌళి ఉదయం పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి పోలీసు ఠాణాకు తరలించారు . ఈ సందర్భంగా మాల మహానాడు ప్రధాన కార్యదర్శి బండి చంద్రమౌళి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి సీఎం కేసీఆర్ కుటుంబ పాలన సాగిస్తున్నారని , దళితులకు ఇస్తానన్న మూడెకరాల భూమి ఇవ్వలేదని , అలాగే దళిత బంధు అన్ని నియోజకవర్గ ప్రజలకు ఇస్తానని చెప్పి మోసం చేశాడని ఆగ్రహించారు . డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని సీఎం కేసీఆర్ మార్చుతా అని అనడం సిగ్గుచేటని అన్నారు . రానున్న రోజుల్లో దళితులంతా ఒక్కటై తెరాస ప్రభుత్వానికి గద్దె దింపుతామని అన్నారు . అరెస్ట్ చేసిన మాలమహానాడు నాయకులను విడుదల చేయాలని డిమాండ్ చేశారు ..

బావిలో పడి విద్యార్థి మృతి

అమరావతి, మార్చి 25: స్థానిక కందుకూరు రోడ్ లోని సిద్ధవటం వెంకటేశ్వర్లు కుమారుడు సిద్ధవటం లీలాకృష్ణ (17) శుక్రవారం కందుకూరు రోడ్ లో గల పెద్ద చెరువు దగ్గర ఉన్న బావిలో శవమై తేలాడు. ?అక్షర కాలేజీలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతున్న లీలాకృష్ణ గురువారం సాయంత్రం బైక్ మీద బయటకు వెళ్ళి రాత్రి ఇంటికి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతుకులాట ప్రారంభించారు. ఆ ప్రక్రియలో శుక్రవారం మృతుడి మోటర్ బైక్ డీవీ పార్క్ వద్ద పార్క్ చేసి ఉండడంతో అనుమానమొచ్చిన కుటుంబ సభ్యులు బావి లోకి చూడగా లీలాకృష్ణ శవమై పడి ఉన్నాడు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు రంగం లోకి దిగిన పోలీసులు మృతదేహాన్ని బయటకు తీసి,కేసు నమోదు చేసుకుని దర్యాప్తును ప్రారంభించినట్టు ఎస్సై కొప్పెర సురేష్ తెలియజేశారు.

ఖమ్మంకు 49.49 కోట్ల ఫండ్స్.. కేసీఆర్, కేటీఆర్ సహకారంతో సమగ్రాభివృద్ధి

ఖమ్మం, మార్చి 25: : సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ సహకారంతో ఖమ్మం నగర రూపురేఖలు మార్చి సమగ్రాభివృద్ధి చేయగలిగామని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ స్పష్టం చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వంలో పారదర్శక పాలన అందిస్తుండడంతో ఖమ్మానికి మహర్దశ పట్టిందని పేర్కొన్నారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అభివృద్ధి పనులకు తన విజ్ఞప్తి మేరకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎస్డీఎఫ్ కింద 49.49 కోట్ల రూపాయల నిధులు విడుదల చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు. సీఎం కేసీఆర్, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సహకారంతో ఇప్పటికే 1000 కోట్ల రూపాయలకు పైగా అభివృద్ధి పనులు చేపట్టినట్టు వివరించారు. రాష్ట్రంలో హైదరాబాద్ తర్వాత అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న నగరం ఖమ్మం అని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ తెలిపారు. నగరంలో వందల కోట్లతో చేపట్టిన అభివృద్ధి పనులను చూసి ఇతర ప్రాంతాల ప్రజలు సంతోషిస్తుంటే ఖమ్మం నగరానికి చెందిన కొందరు దుర్బుద్ధితో మాట్లాడడం సిగ్గుమాలిన చర్య అని మంత్రి అన్నారు.

పట్టణ ప్రగతిలో భాగంగా ప్రతి నెలా ఖమ్మానికి రూ.2.70 లక్షల నిధులు వస్తున్నాయన్నారు. గోళ్లపాడు కాలువపై 100 కోట్లతో దాదాపు 11 కిలోమీటర్ల మేర అండర్ డ్రైనేజీ పైపులైన్ నిర్మించి త్రీటౌన్ ప్రజల సమస్యను పరిష్కరించామన్నారు. రానున్న 30 ఏళ్లకు సరిపడా పైపులైన్లు ఏర్పాటు చేశామన్నారు. కార్పొరేషన్ నిధులనే కాకుండా ఇతర నిధులను నగరాభివృద్ధికి కేటాయించామన్నారు. రోడ్ల విస్తరణ, డివైడర్లు, సెంట్రల్ లైటింగ్, డ్రెయిన్లు వంటి నిర్మాణాలు చేపట్టామన్నారు. కేంద్రం ఒక్క రూపాయి ఇవ్వకున్నా ఖమ్మం అభివృద్ధికి శ్రమిస్తున్నామన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని ప్రాంతాలనూ అభివృద్ధి చేయడమే లక్ష్యమని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ చెప్పారు.

నవోదయ విద్యాలయాల ఏర్పాటుపై టీఆర్ఎస్ వాయిదా తీర్మానం..

న్యూఢిల్లీ, మార్చి 25: నవోదయ విద్యాలయాల ఏర్పాటు గురించి పార్లమెంట్ ఉభయసభల్లో ఇవాళ టీఆర్ఎస్ పార్టీ వాయిదా తీర్మానం ఇచ్చింది. రాజ్యసభలో రూల్ 222 కింద ఈ అంశాన్ని చర్చించాలని వాయిదా తీర్మానంలో టీఆర్ఎస్ నేత ఎంపీ కే కేశవ రావు కోరారు. ఇదే అంశాన్ని చర్చించాలని లోక్‌సభలో టీఆర్ఎస్ పక్ష నేత నామా నాగేశ్వరరావు వాయిదా తీర్మానం ఇచ్చారు.

నవోదయ విద్యాలయ సమితి.. విద్యా మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలోని స్వయం ప్రతిపత్తి గల సంస్థ. దేశంలోని అన్ని జిల్లాల్లో నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయడం తప్పనిసరి. ఈ విద్యాలయాలు నాణ్యమైన విద్యలో అగ్రగామిగా ఉన్నాయి. రాష్ట్రాలలోని ఇతర సంస్థలకు ఇవి ఆదర్శంగా పనిచేస్తాయి. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రంలో 33 జిల్లాల ప్రకటన జరిగింది. నవోదయ విద్యాలయాల స్థాపన విద్యా రంగంలో ప్రముఖ పాత్ర పోషిస్తుంది?, అకడమిక్ ఎక్సలెన్స్ కోసం ఆ విద్యాలయాల ఏర్పాటు తప్పనిసరి. నూతన విద్యా సంవత్సరం అమలులోకి వస్తున్నందున ఈ అంశం చాలా ముఖ్యమైనదని వాయిదా తీర్మానంలో కేశవరావు, నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు.

హర్యానా నేతలతో భేటీ అయిన రాహుల్ గాంధీ

న్యూఢిల్లీ, మార్చి 25:కాంగ్రెస్ ఎంపీ రాహుల్ గాంధీతో హర్యానా కాంగ్రెస్ నేతలు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో మాజీ ముఖ్యమంత్రి, సీనియర్ నేత భూపేందర్ సింగ్ హుడా, కుమారి షెల్జా, రణదీప్ సూర్జేవ